
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి:13 సంచిక:259 వరంగల్, 9-7-2026 , గురువారం పేజీలు: 8 వెల: 1.00


## గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: సీఐ

సారంగాపూర్ మండలంలోని చించొలి (బి) గ్రామంలో నిర్మల్ రూరల్ సిఐ. యం. కృష్ణ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రత కోసం సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.




హైదరాబాద్, జులై 8 కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు.

హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ–క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అంతర్జాతీయ ప్రతినిధులు

సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బం: బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బోర్డు సలహాదారు, మహేశ్ కొండూరు (: అమెరికా ప్రభుత్వ సలహాదారు మొమెంటం టెక్నాలజీస్ సీఈఓ, అమిత్ మెహ్రా: ఆక్సన్ టెక్నాలజీస్ సీఈఓ, దిలెక్ , నార్వే మాజీ స్టేట్ సెక్రటరీ, థామస్ ఫ్రోలిక్, దక్షిణాఫ్రికా పార్లమెంట్ సభ్యుడు, సెంథిల్ తొండమాన్, సిలోన్ వర్కర్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు( శ్రీలంక) సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.



## బద్రీనాథ్ ఆలయ విరాళాలు.. ఓ సిబ్బందిపై వేటు

హైదరాబాద్: బద్రీనాథ్ ఆలయ విరాళాల అవకతవకలపై శ్రీ బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) నలుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దర్యాప్తు కమిటీ విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలోనే శ్రీ బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపులు కమిటీ ఓ సిబ్బందిపై వేటు వేసింది. విరాళాలు చోరీ చేశాడన్న ఆరోపణల కారణంగా అతడిని విధుల నుంచి సస్పెండ్ చేసింది.

దీనిపై బీకేటీసీ చైర్మన్ హేమంత్ ద్వివేది స్పందిస్తూ.. 'ప్రైవేట్ సెక్రటరీగా పని చేసే ప్రమోద్ నౌతియాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశాం. ప్రాథమిక దర్యాప్తులో విరాళాల విషయంలో అతడు అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది' అని పేర్కొన్నారు. ఇక, సస్పెండ్ అయిన ప్రమోద్ నౌతియాల్‌పై మంగళవారం రాత్రి బద్రీనాథ్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ ఎఫ్ఐఆర్ నమోదైంది. బద్రీనాథ్ ఆలయ విరాళాలు, కానుకల లెక్కింపులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఈ కమిటీని ఆదేశించారు.




హైదరాబాద్, జులై 8 కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రేపు (గురువారం) తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రేపు ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు.

రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.



## 'కొత్త కేటాయింపు కాదు'.. తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

హైదరాబాద్, జులై 8: సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్(వీవీదీ=) యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు.

కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.




దేశవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు ఈరోజు (బుధవారం) భారీగా సోదాలు చేపట్టారు. ఐసీస్ ఏక్యూఐఎస్ ఉగ్రవాద కార్యకలాపాల ప్రచారంపై సోదాలు చేశారు. భారత్‌లో హింసాత్మక జిహాద్ ద్వారా ఇస్లామిక్ స్టేట్ ఏర్పాటు కుట్రపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు 10 రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలోని మొత్తం 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

ఈ సోదాల్లో పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపనున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 11 మంది నిందితులు, ఓ బాలుడిని జువెనైల్ నుంచి అదుపులోకి తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. విజయవాడ పోలీసులు మార్చిలో నమోదు చేసిన కేసును మేలో ఎన్ఐఏకు బదిలీ చేసిన విషయం తెలిసిందే.

ప్రధాన నిందితుడు రెహ్మాతుల్లా షరీఫ్ మహ్మద్ నివాసంలో గతంలో ఐసీస్, ఏక్యూఐఎస్‌కు సంబంధించిన అభ్యంతరకర ప్రచార సామగ్రి లభ్యమైంది. గతంలో స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఎన్ఐఏ అధికారులు ఇవాళ సోదాలు నిర్వహించారు. అరెస్టైన నిందితులు దేశంలోని యువతను జిహాదీ భావజాలం వైపు మళ్లించే ప్రయత్నాలు చేసినట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.

విదేశీ హ్యాండ్లర్లతో ఆన్‌లైన్ ద్వారా సంబంధాలు కొనసాగిస్తూ ఉగ్ర భావజాలాన్ని వ్యాప్తి చేసినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. దేశాన్ని అస్థిరపరిచి 'ఖలీఫత్' స్థాపనకు కుట్ర పన్నిన వారిని గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు.

## ఇండోనేషియా పర్యటనలో హిందీ పాట ప్రస్తావన.. మోదీకి ధన్యవాదాలు చెప్పిన కరణ్ జోహార్..

: భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఇండోనేషియాలోని జకార్తాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఇండోనేషియాలో ఓ భారతీయ సినిమాలోని పాటకు మంచి క్రేజ్ ఉందని అన్నారు. 'కుచ్ కుచ్ హోతా హై' సినిమాలోని 'కుచ్ కుచ్ హోతా హై' పాటను ప్రస్తావించారు. మోదీ మాట్లాడుతూ.. 'ఇక్కడ భారతదేశానికి చెందిన 'కుచ్ కుచ్ హోతా హై' పాట చాలా ప్రాచుర్యం పొందింది. భారతదేశం, ఇండోనేషియా కలిసి ముందుకు సాగినప్పుడు.. ఆ ప్రయాణం కేవలం 'కుచ్ కుచ్' (కొంచెం కొంచెం) దగ్గరే ఆగిపోకుండా 'బహుత్ కుచ్' (చాలా ఎక్కువ) సాధించడానికి దారి తీస్తుంది' అని అన్నారు.



ఇండోనేషియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ 'కుచ్ కుచ్ హోతా హై' పాటను ప్రస్తావించటంపై ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు, నటుడు కరణ్ జోహార్ స్పందించారు. 'కుచ్ కుచ్ హోతా హై' సినిమాకు దర్శకత్వం వహించింది ఆయనే. ప్రధాని తన సినిమాలోని పాటను ప్రస్తావించటంపై కరణ్ సంతోషం వ్యక్తం చేశారు. 'జకార్తాలో మన గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'కుచ్ కుచ్ హోతా హై' సినిమా గురించి మాట్లాడటం చాలా సంతోషాన్ని, గర్వాన్ని కలిగించింది. అన్నింటికీ అతీతమైన ఒక భాష నిజంగానే ఉంది.. అదే ప్రేమ. ఈ పాటను ఆదరించి.. ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయేలా చేసినందుకు మీకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

భారత శక్తి

# ఆరేళ్లలో 67 లక్షల సైబర్ నేరాలు

ప్రపంచం మొత్తం మీద డిజిటల్ డేటాలో భారతదేశం ఇప్పుడు 20 శాతానికి చేరుకుంది. డిజిటల్ చెల్లింపులు, స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరగడంతో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు కృత్రిమ మేధస్సు (ఎఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీ ఉపయోగించి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో ప్రజలను మోసగిస్తున్నారు. కొన్ని కోట్లు కొల్లగొడుతున్నారు. 2019- 2025 వరకు 67.32 లక్షల సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రెండింట మూడొంతులు అంటే 43.22 లక్షల కేసులు గత రెండేళ్ల లోనే నమోదు కావడం గమనార్హం. గత ఆరేళ్లలో సైబర్ మోసాల ద్వారా సుమారు రూ. 55,000 కోట్లు బాధితులు నష్టపోయారు. అంటే ప్రతి ఐదు రూపాయల్లో నాలుగు రూపాయలు సైబర్ మోసాల ఖాతాకే చేరాయి. అంతేకాదు అశ్లీల పదజాలం కూడా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లద్వారా వ్యాప్తి చెందుతోంది.రేప్ వీడియో, చైల్డ్ వీడియో ద్వారా పిల్లలకు సంబంధించిన అసభ్యకరమైన పదజాలంతో పెయిడ్ యాడ్స్ కనిపించాయని వాటిని క్లిక్ చేసిన వినియోగదారులు టెలిగ్రామ్ ఛానెళ్లకు మళ్లించి ఆ వీడియోలను విక్రయిస్తున్నారని ఓ మీడియా సంస్థ బయటపెట్టగా ప్రభుత్వం స్పందించి ఆ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత మెటా సంస్థను గట్టిగా హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలు చాలా పెద్ద సమస్యలో ఓ చిన్నభాగం మాత్రమే. రోజురోజుకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అంతకన్న వేగంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. వీటి నియంత్రణకు ప్రత్యేక నియంత్రణ చట్టాన్ని పరిశీలిస్తోంది. ఇప్పటివరకు డీప్‌ఫేక్స్, ఇతర సమస్యలను నివారించడానికి ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)చట్టంపై ఆధారపడుతూ వచ్చింది అయితే ఎఐ వ్యవస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి, సాంకేతికతను సురక్షితంగా మార్చడానికి ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ పర్యావరణ వ్యవస్థ మనకు ఏర్పాటైంది. ఇందులో ఆధార్, యుపిఐ, ఒఎన్‌డిసి వ్యవస్థలు ఇమిడి ఉన్నాయి. ఆధార్ వల్ల ప్రజల గుర్తింపు స్థిరీకరణ జరగడమే కాక, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరడానికి ఉపయోగపడుతుంది. యుపిఐ అన్నది తక్షణ చెల్లింపుల వ్యవస్థ. స్మార్ట్‌ఫోన్ ద్వారా చిల్లర వ్యాపారం నుండి పెద్దపెద్ద లావాదేవీల వరకు సెకన్లలో డబ్బులు పంపడానికి, స్వీకరించడానికి తోడ్పడుతోంది. ఒఎన్‌డిసి వాణిజ్య రంగాన్ని వికేంద్రీకరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ నెట్‌వర్క్. దీని ద్వారా చిన్న వ్యాపారులు, స్థానిక విక్రేతలు, కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించవచ్చు. ఈ ప్లాట్‌ఫారాలన్నీ సామాన్యుల దైనందిన జీవితాన్ని ఎంతో సులభతరం చేశాయి. ఇవి పాలనా వ్యవహారాలను, ఆర్థిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ సౌకర్యాలు ఎలా ఉన్నా డిజిటల్ దాడులు విస్తరించే ప్రమాదాలు కూడా పెరిగాయి. కృత్రిమ మేధస్సు సహాయంతో జరిగే సైబర్ దాడులను గుర్తించడం, వాటిని నివారించడం చాలా కష్టంగా మారుతోంది. ఈ దాడులు బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్స్, రక్షణ (డిఫెన్స్), విద్యుత్, ఆరోగ్య భద్రతరంగాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు ఆధారంగానే సైబర్ నేరగాళ్లు అత్యంత నమ్మదగిన ఫిషింగ్ ఈ మెయిల్స్, డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ గుర్తింపులు, అధునాతన మాల్వేర్‌ను సృష్టిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ కనిపెట్టలేని విధంగా నిరంతరం తమ కోడ్‌ను మార్చుకునే మాల్‌వేర్‌ను సృష్టిస్తున్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎఐ టూల్స్ సహాయంతో హ్యాకర్లు సాఫ్ట్‌వేర్‌లో లోపాలను అందరికన్నా ముందుగానే పసిగట్టి దాడులకు పాల్పడుతున్నారు. వీటిని నివారించడం సైబర్ సెక్యూరిటీ నిపుణులకు పెద్ద సవాలుగా మారింది. సైబర్ ముప్పులను నివారించడానికి ప్రభుత్వం అనేక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇండియా ఎఐ మిషన్‌తోపాటు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి ఇన్) వ్యవస్థను బలోపేతం చేసింది. జీరో ట్రస్ట్ అనే పద్ధతిని స్వీకరించింది.సాధారణ భద్రత విధానాల్లో ఒకసారి నెట్‌వర్క్ లోకి ప్రవేశించిన ఎవరినైనా లేదా ఏదైనా పరికరాన్ని నమ్ముతారు. కానీ జీరో ట్రస్ట్ విధానంలో, నెట్‌వర్క్ లోపల ఉన్నా లేదా బయట ఉన్నా ఎవరినీ గుడ్డిగా నమ్మరు. ఆ వినియోగదారుడి పనికి అవసరమైన డేటా, ఫైల్స్ లేదా అప్లికేషన్‌కు మాత్రమే అనుసంధానం కలుగుతుంది. దీనివల్ల డేటా రక్షణ కలుగుతుంది. సైబర్ దాడుల నుండి డేటాను కాపాడుకోడానికి ప్రభుత్వ ఏజెన్సీలు సిఇఆర్‌టి ఇన్ వంటి సంస్థలు భద్రతా లోపాలను గంటల వ్యవధి లోనే పరిష్కరించాలన్న నిబంధనలు తీసుకు వస్తున్నారు. భారత్ ఏ దేశంపై ఆధారపడకుండా ఇప్పుడు స్వంతంగా కృత్రిమ మేధస్సు సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. రూ.10,300 కోట్లకు పైగా బడ్జెట్‌తో కేంద్ర ప్రభుత్వం ఇండియా ఎఐ మిషన్‌ను ప్రారంభించింది. లక్షలాది మందికి ఉపయోగపడేలా జిపియు కంప్యూటింగ్ (గ్రాఫింగ్ ప్రాసెసింగ్ యూనిట్), స్టార్టప్ ఫండింగ్ వ్యవస్థలను అందుబాటు లోకి తెస్తోంది. ఏదేమైనా ఈ ప్రయత్నాలన్నీ విచ్ఛిన్నంగానే ఉంటున్నాయి. 2024లో దేశవ్యాప్తంగా మొత్తం 1,01,118 సైబర్ నేరాలు నమోదయ్యాయి. కాగా తెలంగాణలో వాటి సంఖ్య 27,230. అంటే తెలంగాణ వాటానే 27%గా నమోదయింది. రాష్ట్రంలో రోజుకు సగటున 75 సైబర్ నేరాల కేసులు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే తరహాలో కర్ణాటకలో 21,993 కేసులు నమోదై రెండోస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో ఆర్థిక మోసాల బారిన పడుతున్న బాధితుల్లో తెలంగాణ వాసులు దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.క్రైమ్‌రేట్ ఏకంగా 71.1 : ఒకవైపు సైబర్ నేరగాళ్ల ముఠాలు తెలంగాణ వాసుల్నే లక్ష్యంగా చేసుకొని ఆర్థిక దోపిడీకి పాల్పడుతుంటే మరోవైపు అభియోగాల నమోదు రేటు అధమ స్థానంలో ఉండటం విస్తుగొలుపుతోంది. జనాభా ఆధారంగా రాష్ట్రంలో క్రైమ్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా 71.1గా నమోదు అయింది. రెండోస్థానంలో ఉన్న కర్ణాటకలో అది 32.2. దేశవ్యాప్త సగటు 7.4 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత విషయంలో పోలీస్‌శాఖ వాదన మరోలా వినిపిస్తోంది. తమకు అందుతున్న ప్రతీ ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తుండటంతోనే కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు

# కాపు నేతల్లో పరుగు పందెం

కాకినాడ, జూలై 8

వైసీపీ కాపు సామాజికవర్గం నేతల్లో పోటీ ఎక్కువ కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో గెలవడమే కాకుండా పార్టీ అధికారంలోకి వస్తే తమకు కేబినెట్ పదవి దక్కుతుందన్న భావన చాలా మందిలో వ్యక్తమవుతుంది. అందుకే వైసీపీ లో ఇప్పుడు కాపు సామాజికవర్గం నేతల వాయిస్ మాత్రమే గట్టిగా వినిపిస్తుంది. మిగిలిన సామాజికవర్గం నేతలు పెద్దగా కనిపించడం లేదు. గతంలో మంత్రులుగా పనిచేసిన రెడ్డి, ఎస్.సి, ఎస్టీ, కమ్మ సామాజికవర్గం నేతలు కూడా వైసీపీ తరుపున బయటకు వచ్చి మాట్లాడటం లేదు కానీ.. కాపు సామాజికవర్గం నేతలు మాత్రం హైలెట్ కావడానికి విపరీతంగా ప్రయత్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం వచ్చే ఎన్నికల్లో గెలిస్తే పదవి కోసమేనన్న కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తుందివైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపు సామాజికవర్గం నేతలకు జగన్ తన కేబినెట్ లోఅవకాశం కల్పించారు. బొత్స సత్యనారాయణ, కన్నబాబు, అంబటి రాంబాబు, పేర్ని నాని, ఆళ్ల నాని వంటి వారు మంత్రి పదవిని జగన్ మంత్రివర్గంలోపొందారు. ఆళ్ల నాని పార్టీ నుంచి వెళ్లిపోయినా మిగిలిన నేతలుమాత్రం పార్టీలోనే ఉండిపోయారు. ఎవరూ ఇతర పార్టీల్లో చేరేందుకు కూడా ప్రయత్నించలేదు. సహజంగా జనసేన లోకి వెళ్లాల్సిన నేతలు కూడా వైసీపీలోనే ఉండిపోయారు. ఇక వెళ్లే అవకాశం కూడా లేకపోవచ్చు. అయితే ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీ కాపు నేతల్లోనే పదవి కోసం రేసు మొదలయినట్లు కనిపిస్తుంది. గత కొన్ని రోజులుగా చూసిన వారికి ఎవరికైనా ఇదే భావన అనిపించక మానదు. . వైసీపీ ఓటమి పాలయి పదకొండు సీట్లకే పరిమితమయిన తర్వాత కాపు నేతలే ఎక్కువ గళం విప్పుతున్నారు. ఇక ఇటీవల ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కూడా హైలెట్ కావడానికి ప్రయత్నిస్తున్నారు. తోట త్రిమూర్తులు సీనియర్ నేత. అందుకే ఆయన ఇటీవల తన ఇలాకాలో వైసీపీ కాపు నేలత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జగన్ దృష్టిలో పడేందుకు ప్రయత్నించారు. అందులో తోట త్రిమూర్తులు సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ముద్రగడ పద్మనాభం వంటి నేతలు అనారోగ్యంతో బాధపడుతుండటంతో తోట త్రిమూర్తులు కాపు సామాజికవర్గాన్ని వైసీపీకి దగ్గర చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మొత్తం మీద వైసీపీలో ఇతర సామాజికవర్గాల కంటే కాపు సామాజికవర్గం నేతల హడావిడే ఎక్కువగా కనిపిస్తుంది. మరి కాపు నేతల్లో ఎవరు రేసులో ముందుంటారన్నది కాలమే తేల్చాల్సి ఉంది.

మండలిది అదే బాట...

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు రాజకీయ వైరాగ్యం వచ్చింది. ఆయన గత ఎన్నికల్లో తాను పోటీ చేసి తప్పు చేశానని బాధపడుతున్నారు. నిజానికి తాను గెలిచి తప్పు చేశానని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అనడం ఏపీ రాజకీయాలకు అద్దం పడుతుంది. నిజానికి మండలి బుద్ధ ప్రసాద్ సౌమ్యుడు. ఆయన ఎవరినీ నొప్పించరు. ఒకరిని మాట తూలే వ్యక్తి కాదు. నాయకుల్లో విభిన్నమైన నేతగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు పేరుంది. ఆయన తండ్రి మండలి వెంకట కృష్ణారావు నుంచి నేర్చుకున్న రాజకీయ పాఠాలు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను రాజకీయంగా ఇంత వరకూ తీసుకు వచ్చాయి.తెలుగు భాషను కాపాడుకోవడం కోసం దశాబ్ద కాలం నుంచి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అనేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలోఆయనకు మంచి పేరుంది. అవినీతి, ఆరోపణలకు దూరంగా ఉంటారు. ఆయన రాజకీయ జీవితంలో ఇప్పటి వరకూ చిన్న మచ్చ లేదు. కాకుంటే ఒకటే. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అనేక పార్టీలుమారారు. కాంగ్రెస్ లోఉన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తర్వాత టీడీపీలోచేరారు. 2014 లోటీడీపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నాడు శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా పనిచేశారు. అయితే గత ఎన్నికలకు ముందు ఆయనకు టికెట్ ఇబ్బందికరం కావడంతో జనసేనలోకి మారారు. ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అవనిగడ్డ నియోజకవర్గంలో సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు ఆయన ఎదుర్కొంటున్నారు బహుశ అదే ఆయనను బాధించి ఉండవచ్చంటున్నారు. తనకన్నా రాజకీయంగా తక్కువ అనుభవం ఉన్న నేతలతో పాటు వయసు కూడా తక్కువ ఉన్న వారు తనను విమర్శించడం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తట్టుకోలేకపోతున్నారు. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కూడా వ్యక్తిగత విమర్శలకు వేదికగా మారడం ఆయనను మరింత బాధించినట్లుంది. అందుకే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తాను రాజకీయాల్లో ఎందుకున్నానో అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలవడమే పెద్ద తప్పు చేశానని మండలి బుద్ధప్రసాద్ అన్నారంటే ఎంత వేదన చెందారో అర్థం చేసుకోవచ్చు. దిగజారిన రాజకీయ విలువలను చూసి రోజూ బాధపడుతున్నానని మండలి బుద్ధప్రసాద్ అన్నారంటే అందుకు గల కారణాలు నేటి తరం రాజకీయ నేతలు తెలుసుకోవాల్సి ఉంటుంది.

# దళిత క్రైస్తవ సామాజికవర్గం చుట్టూ రాజకీయ చదరంగం

ఏలూరు, జూలై 8,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఎన్నికల ముగింపు తర్వాత కూడా తెరవెనుక సమీకరణాలు అత్యంత వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో సుమారు 15% నుండి 18% వరకు బలంగా ఉంటూ, దశాబ్ద కాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత నమ్మకమైన, సహజ సిద్ధమైన ఓటు బ్యాంక్‌గా ఉన్న దళిత క్రైస్తవ సామాజికవర్గం చుట్టూ ఇప్పుడు సరికొత్త రాజకీయ చదరంగం నడుస్తోంది. మొన్నటివరకు జగన్ మోహన్ రెడ్డికి ఏకపక్షంగా అండగా నిలిచిన ఈ వర్గానికి తానే ఏకైక లీడర్నని, రక్షకుడినని చెప్పుకుంటూ జై భీమ్ భారత్ పార్టీ అధినేత, లాయర్ జడ శ్రవణ్ కుమార్ రంగంలోకి దిగారు. గత ఎన్నికల్లో మంగళగిరితో పాటు పలు స్థానాల్లో సొంతంగా అభ్యర్థులను నిలబెట్టి ఓట్లు చీల్చిన శ్రవణ్.. ఇప్పుడు ఏకంగా తానే దళిత క్రైస్తవుల ప్రత్యామ్నాయ డిప్యూటీ సీఎం అనే రేంజ్‌లో బిల్డప్ ఇస్తూ చేస్తున్న రాజకీయం ఢిల్లీ స్థాయి దాకా చర్చనీయాంశమైంది.రాజకీయ నిపుణుల లోతైన విశ్లేషణ ప్రకారం.. జడ శ్రవణ్ కుమార్‌కు అత్యంత స్పష్టమైన, సుదూర రాజకీయ లక్ష్యాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ఏలూరులో జరిగిన దళిత క్రైస్తవుల నిరసన సభలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ ఆయన చేసిన తీవ్రమైన వ్యాఖ్యలు దీనికి స్పష్టమైన ఉదాహరణ. పవన్ కల్యాణ్ కాపు సామాజికవర్గానికి డిప్యూటీ సీఎం అయితే.. నేను దళిత క్రైస్తవ సామాజికవర్గానికి డిప్యూటీ సీఎంను అనే తరహాలో శ్రవణ్ క్లెయిమ్ చేసుకోవడం వెనుక.. జగన్ మోహన్ రెడ్డి ఇమేజ్‌ను పక్కనబెట్టి, సదరు ఓటు బ్యాంక్‌ను తన స్వంత అకౌంట్‌లోకి మార్చుకోవాలనే మైండ్ గేమ్ స్పష్టంగా కనిపిస్తోంది. అదే సమయంలో జోసఫ్ రావణ్‌కు మద్దతుగా జడ శ్రవణ్ పని చేశారు. ఇక్కడే వైసీపీ ఊహించని పెద్ద పొలిటికల్ షాక్ తగలనుంది. జోసఫ్ రావణ్, జడ శ్రవణ్ కుమార్ వంటి వారు పవన్ కల్యాణ్‌ను, కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుంటే.. వైసీపీ అనుకూల మీడియా వీరికి విపరీతమైన కవరేజ్ ఇస్తూ ప్రమోట్ చేస్తోంది. కూటమిని ఇబ్బంది పెట్టడానికి వీరు పనికొస్తారని జగన్ మోహన్ రెడ్డి భావిస్తుండవచ్చు. కానీ, పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్న నిజం ఏంటంటే.. వీరిని ఎంతగా ప్రోత్సహిస్తే అంతగా వైకాపాకే భారీ నష్టం వాటిల్లుతుంది. ఎందుకంటే, దళిత క్రైస్తవ సమాజంలో ఒక కొత్త లీడర్‌గా జడ శ్రవణ్ కుమార్ ఎస్టాబ్లిష్ అయితే.. మొదట ఖాళీ అయ్యేది వైసీపీ ఓటు బ్యాంక్ అని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీలో దళిత, మైనారిటీ వర్గాలు వైసీపీ ఐదేళ్ల పాలనలో తమకు జరిగిన అన్యాయాలు, నిధుల మళ్లింపుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని గత ఎన్నికలు నిరూపించాయి. జగన్ మోహన్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే తమను వాడుకున్నారనే భావన క్రైస్తవ పెద్దలలో బలంగా నాటుకుంటోంది. అందుకే గత ఎన్నికల్లో కొంత మంది కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఇలాంటి తరుణంలో జడ శ్రవణ్ కుమార్ రూపంలో ఒక దూకుడున్న దళిత న్యాయవాది, క్రైస్తవ హక్కుల రక్షకుడిగా ప్రచారం పొందితే.. ఆ వర్గాల యువత వైసీపీని వదిలేసి జై భీమ్ భారత్ పార్టీ వైపు మళ్లే అవకాశాలు 100 శాతం ఉన్నాయి. అంటే, కూటమిని దెబ్బతీయడానికి వాడుతున్న ఆయుధమే.. చివరికి వైసీపీ పునాదులనే తవ్వేసే ప్రమాదం ఉంది.వైసీపీ అనుసరిస్తున్న ఈ విధానం కచ్చితంగా భస్మాసుర హస్తం లాంటిదేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జోసఫ్ రావణ్ అరెస్ట్‌ను, ఉపా కేసులను బూచిగా చూపిస్తూ జడ శ్రవణ్ కుమార్ చేస్తున్న సెంటిమెంట్ పాలిటిక్స్ వల్ల.. వైసీపీ తన సొంత ఓటు బ్యాంక్‌పై నియంత్రణ కోల్పోతోంది. పవన్ కల్యాణ్ ఐడెంటిటీని ఎదుర్కొనే క్రమంలో, వైసీపీకి ప్రత్యామ్నాయంగా దళిత క్రైస్తవ సమాజానికి జడ శ్రవణ్‌ను లీడర్‌గా మార్చే ఈ వ్యూహం.. రాబోయే 2029 ఎన్నికల నాటికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆయా సామాజికవర్గాల్లో మూడో స్థానానికి పడిపోయేలా చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

## విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఐఏ సోదాలు

విజయవాడ , జూలై 8,

విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వించిపేటలో తెల్లవారుజాము నుంచి ఎన్ఐఏ (ఔఎం) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వించిపేట గాంధీ బొమ్మ సెంటర్లోని ఓ నివాస గృహంలో ఎన్ఐఏ బృందం తనిఖీలు చేపట్టింది. స్థానిక పోలీసుల సహకారంతో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ఎన్ఐఏ అధికారులు పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

======================

## ప్రొద్దుటూరులో ఏకకాలంలో ఆరు చోట్ల అకస్మిక దాడులు

కడప, జూలై 8,

ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రొద్దుటూరులోని నిషేధిత విష రసాయనాల ఫ్యాక్టరీలపై ఏకకాలంలో 6 చోట్ల అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు.సీఐలు కొండారెడ్డి, వంశీనాథ్, రామాంజనేయుడు, నాగభూషణ్, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, ప్రణయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని బృందాలు ఏకకాలంలో 6 చోట్ల సోదాలు చేశారు.పోలీస్, ఎస్బీ, విజిలెన్స్, రెవిన్యూ, ఇండస్ట్రీస్, ఫుడ్, ఫైర్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు....ఈ ఘటనతో వించిపేట ప్రాంతంలో స్థానికంగా ఆసక్తి నెలకొంది

========================

# పవన్ హోమ్ మంత్రి..?

విజయవాడ, జూలై 8,

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో అనుచిత ప్రవర్తనను అదుపు చేయాలనే ఉద్దేశంతో ఉన్న ప్రభుత్వం ఉగ్రవాదులపై ప్రయోగించే ఉపా చట్టాన్ని వాడుకోవడం సంచలనంగా మారింది. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు గతంలో ఎప్పుడూ ఇంత కఠిన నిర్ణయాలు తీసుకోలేదని, ఇప్పుడు సాధారణ కేసులలో కూడా విపరీతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని చర్చ జరుగుతోంది. చంద్రబాబు ఇలా మారడానికి కారణాలు ఏమైవుంటాయని ఆరా తీస్తున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉప ముఖ్యమంత్రి పవన్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని, అందుకే సీఎం కూడా తన ప్రసంగాల్లో పవన్ పై జరుగుతున్న దాడిని ప్రస్తావిస్తూ తన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలకు వివరిస్తున్నారని అంటున్నారు. దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నేత అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశ్చర్యకరంగా పవన్ ప్రభావంతో నిర్ణయాలు తీసుకోవడం ఏంటి? అన్నదే ప్రస్తుతం పొలిటికల్ సర్కిల్స్ లో విస్తృత చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు వంద సార్లు ఆలోచించే చంద్రబాబు, తన 4.0 సర్కారులో మాత్రం కొన్ని అంశాల్లో జోరు చూపిస్తుండటమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. ఇందులో ప్రధానంగా సోషల్ మీడియా కేసుల విషయంలో చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రత్యర్థులను కూడా విస్మయానికి గురిచేస్తున్నాయని చెబుతున్నారు.రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబుకు తొలి రెండు విడతలు సాఫీగా సాగిపోయాయి. అప్పట్లో సోషల్ మీడియా ప్రభావం లేకపోవడంతో చంద్రబాబు రాజకీయాలు ఒక మోస్తరుగా సాగిపోయేవి అని చెబుతున్నారు. అయితే 2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యాక సోషల్ మీడియా నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న చంద్రబాబు అధికారంలో ఉన్నంత వరకు అవేవీ తనను ఇబ్బంది పెట్టే సమస్యగా భావించలేదని అంటున్నారు. దీంతో అప్పట్లో అంటే 2014-19 మధ్య చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలో పనిచేసిన వారిపై సోషల్ మీడియాలో



ఎంతలా దాడి చేసినా పెద్దగా పట్టించుకోలేదని, పోలీసు కేసులు కూడా పెద్దగా పెట్టలేదని అంటున్నారు. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఈ పరిస్థితిలో పూర్తి మార్పు కనిపిస్తోందని చెబుతున్నారు 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్నాళ్లు సోషల్ మీడియా పోస్టులపై ఉదాసీనంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ స్ట్రాంగ్ రియాక్షన్ తో కేసుల నమోదుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. తనతోపాటు కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై పోలీసులు కనీస చర్యలు తీసుకోలేదని పవన్ అసంతృప్తి వ్యక్తం చేసిన తర్వాత వరుసపెట్టి కేసులు నమోదు చేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురిని అరెస్టు చేయడం గమనిస్తే ప్రభుత్వంపై పవన్ ఒత్తిడి ఎక్కువగానే ఉందన్న విషయం అర్థమవుతోందని అంటున్నారు. ప్రస్తుతం యూట్యూబర్ రావణ్ అరెస్టు ముందు కూడా ‘తాను హోంమంత్రి అయితే’ అంటూ పవన్ సోషల్ మీడియా కార్యకర్తలను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆ తర్వాత రావణ్ అరెస్టు జరగడం, వరుసగా బెయిలు వస్తున్న దశలో ఉపా చట్టం ప్రయోగించడం చూస్తే ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి ఉందనే విషయం అర్థమవుతోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు తన మిత్రుడిని కాపాడుకోవడం కోసం సీఎం చంద్రబాబు ఇంతటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవడమే అంతుచిక్కడం లేదని అంటున్నారు. నాన్చుడు ధోరణితో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తారని, ప్రతివిషయాన్ని భూతద్దంలో చూస్తారని టీడీపీ కార్యకర్తలు సైతం విమర్శిస్తుంటారని చెబుతారు. కానీ, పవన్ విషయంలో చంద్రబాబు నాన్చుడు ధోరణికి స్వస్తి చెప్పడమే కాకుండా, ఆఘమేఘాలపై నిర్ణయాలు తీసుకోవడం, యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం చూస్తే ఉప ముఖ్యమంత్రికి ప్రభుత్వంలో ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నారో అర్థమవుతోందని అంటున్నారు. అయితే ఇలాంటి కఠిన నిర్ణయాలు ప్రభుత్వానికి మంచి చేస్తాయా? లేదా? అన్న విషయమై సీఎం ఆలోచన చేస్తున్నారో? లేదో? కూడా తెలియడం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# గోదావరి జిల్లాలకు జగన్

రాజమండ్రి, జూలై 8,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ చాలా కాలానికి ఆ ప్రాంతానికి వెళు న్నారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చేసే సత్తా కలిగిన ప్రాంతం అది. 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమికి మొత్తానికి మొత్తం సీట్లు పట్టం కట్టి వైసీపీకి జీరో మార్కులు వేసిన కీలక రాజకీయ స్థావరమది. రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు అయిన గోదావరి జిల్లాలలో తమ పర్యటనకు జగన్ శ్రీకారం చుడుతున్నారు. జగన్ ఇప్పటిదాకా రెండేళ్ళ కాలంలో అడపా దడపా పరామర్శలు చేశారు. ఎక్కువగా క్రిష్ణా గుంటూరులలోనే ఆయన పర్యటనలు సాగాయి. మధ్యలో విశాఖ దాకా వచ్చారు. అయితే జగన్ తొలిసారి పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతానికి వస్తున్నారు వారితో కలసి ఆందోళన : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జగన్ పర్యటన ఈ నెల 15న ఉండబోతోంది. ఆక్వా రైతులను పరామర్శించి వారి సాధక బాధలను వినేందుకు జగన్ వస్తున్నారు అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ మధ్యనే ఆక్వా రైతులు తమ సమస్యలను జగన్ కి తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో కలసి తెలియచేశాయి. ఆ సమయంలో వారికి అండగా ఉంటూ వైసీపీ పోరాటం చేస్తుందని జగన్ హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగానే జగన్ పర్యటన భీమవరంలో పెట్టుకున్నారు అని అంటున్నార్. ఆక్వా రైతులను టీడీపీ కూటమి ప్రభుతం రెండేళ్ళ కాలంలో ఆదుకోలేదని వైసీపీ విమర్శిస్తోంది. సిండికేట్ యాజమాన్యాలు దళారులు కుమ్మక్కు అయి ఫీడ్ రేట్లు భారీగా పెంచేసినా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆక్వా రైతులు ఆందోళనలో ఉన్నారని వైసీపీ నేతలు అంటున్నారుఇదిలా ఉంటే ఫీడ్ రేట్లు కొంత తగ్గించినా ఇంకా ఆక్వా రైతులు ఇబ్బందులలోనే ఉన్నారు అని అంటున్నారు. దాంతో ఆక్వా రైతులను స్వయంగా కలసి వారి సాధక బాధకాలను జగన్ వింటారు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి ఈ సందర్భంగా ఆక్వా రైతులను ఆదుకునేందుకు వైసీపీ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. వ్యూహం ఇదేనా : ఇదిలా ఉంటే గోదావరి జిల్లాలు వైసీపీని 2024 ఎన్నికల్లో పూర్తి స్థాయిలో దెబ్బేశాయి. దాంతో వైసీపీ అధికారంలోకి రావడం పక్కన పెడితే ప్రతిపక్షంలోకి కూడా వచ్చేందుకు అవసరమైన సీట్లు



అందుకోలేకపోయింది. ఈ క్రమంలో రెండేళ్ళ పాలన తరువాత జగన్ గోదావరి బాట పట్టారు అని అంటున్నారు. పోయిన చోటనే వెతుక్కోవాలన్నది రాజకీయ జీవులు చెప్పే మాట. ఆ విషయంలో వైసీపీ అధినాయకత్వం కూడా సరైన దారి ఇదే అని గోదావరి జిల్లాలా బాట పడుతోంది అని అంటున్నారు. ఆక్వా రైతుల సమస్యలనే ఆయుధంగా చేసుకుని కూటమి ప్రభుత్వం మీద గట్టిగానే పోరాటం చేయాలన్నది వైసీపీ ఆలోచనగా చెబుతున్నారు. మరి రాక రాక చాలా కాలానికి భీమవరం వస్తున్న జగన్ కి ఏ విధమైన రిసీవింగ్ ఉంటుంది, వైసీపీకి గోదావరి పల్స్ ఏ విధంగా చిక్కుతాయన్నది వేచి చూడాల్సి ఉంది.

# కాక్ రోచ్ ఈజ్ బ్యాక్

హైదరాబాద్, జూలై 8 (

సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాను పునరుద్ధరించాలని దిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సీజేపీ ఎక్స్ ఖాతాను బ్లాక్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. నీట్ పునఃపరీక్ష పూర్తయిన నేపథ్యంలో ఖాతాను బ్లాక్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ కేసును జస్టిస్ స్వర్ణ కాంత శర్మ విచారించారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, నీట్ రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో గందరగోళం తలెత్తకుండా ఉండేందుకే సీజేపీ ఎక్స్ ఖాతాను తాత్కాలికంగా బ్లాక్ చేసినట్లు కోర్టుకు తెలిపారు. లక్షలాది మంది విద్యార్థులు హాజరయ్యే జాతీయ స్థాయి పరీక్ష సమయంలో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే పోస్టులు పరీక్ష నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉందని కేంద్రం భావించిందని వివరించారు. కేంద్రం జారీ చేసిన బ్లాకింగ్ ఉత్తర్వును సవాల్ చేస్తూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫు న్యాయవాదులు, సోషల్ మీడియా ఖాతాను నిలిపివేయడం భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు, ప్రస్తుత పరిస్థితుల్లో ఖాతాను బ్లాక్ చేయడానికి ఎలాంటి కారణం లేదని తేల్చింది. నీట్ పునఃపరీక్ష ఇప్పటికే పూర్తయినందున కేంద్రం వ్యక్తం చేసిన ప్రాథమిక ఆందోళనకు ఇప్పుడు ప్రాధాన్యం లేదని పేర్కొంది.

కొనసాగుతున్న సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష

మరోవైపు, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కూడా కొనసాగుతోంది. జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిరసనకారులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయన బరువు 7.3 కిలోలు తగ్గినట్లు తాజా వైద్య నివేదికల్లో పేర్కొన్నారు. రక్తపోటు 102/61 ఎంఎంహెచ్‌జీగా, రక్తంలో గ్లూకోజ్ స్థాయి 68 ఎంజీ/డీఎల్‌గా నమోదైనట్లు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని నిర్వాహకులు వెల్లడించారు. దీర్ఘకాల నిరాహార దీక్ష ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిరసనకారులు స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు తాజా తీర్పుతో సీజేపీ ఎక్స్ ఖాతా పునరుద్ధరణకు మార్గం సుగమం కాగా, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రభుత్వ నియంత్రణ అధికారాలపై మరోసారి చర్చ ప్రారంభమైంది. కాగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు వివరించిన ప్రకారం, జూన్ 21న జరిగిన నీట్ రీ-టెస్ట్‌కు ముందు విద్యార్థుల్లో అనవసర ఆందోళనలు, అపోహలు వ్యాపించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చర్య తీసుకుంది. పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన తెలిపారు. దాంతో మే 21న దాని అసలు ఎక్స్ ఖాతాను భారతదేశంలో నిలిపివేశారు. అనంతరం ఈ బృందం 'అనీఇనెతీనీజీఇష్ట్ర ఎబ ఃజీఇని' పేరుతో మరో కొత్త ఎక్స్ ఖాతాను ప్రారంభించింది. ప్రస్తుతం ఆ ఖాతాకు రెండు లక్షల 27 వేలకుపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# హైదరాబాద్ లో కార్మిక మంత్రి ప్రజా దర్బారు

విజయవాడ, జూలై 8,

సాధారణంగా ఒక రాష్ట్రానికి చెందిన మంత్రులు తమ సొంత నియోజకవర్గాలు లేదా జిల్లా కేంద్రాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించి సమస్యలను పరిష్కరించడం మనం చూస్తుంటాం. కానీ, ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సరికొత్త సంప్రదాయానికి తెరలేపారు. పక్క రాష్ట్రమైన హైదరాబాద్‌లో ఏకంగా ప్రజా దర్బారుతోపాటు జాబ్ మేళా నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. హైదరాబాద్‌లో బిక్షపతి యాదవ్ కళ్యాణ మండపంలో మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా మంత్రి సుభాష్ వినూత్నంగా ఈ కార్యక్రమం నిర్వహించారని అంటున్నారు. సాధారణంగా వృత్తి, వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన లక్షల మంది ఏపీ వాసులు తమ సొంత రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సేవలు, పరిష్కారాల కోసం చాలా ఇబ్బందులు పడుతుంటారు. చిన్నచిన్న పనుల కోసం హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు వెళ్లి ఆ పనులు చేయించుకునేందుకు వ్యయప్రసాలకు గురవుతుంటారు. ఇలాంటి వారి కోసం మంత్రి సుభాష్ చేసిన ప్రయోగం అభినందనలు అందుకుంటోంది. సహజంగా ఎన్నికల సమయంలో ఓటర్లు ఎక్కడ ఉంటే నేతలు అక్కడకు క్యూ కడుతుంటారు. అదేవిధంగా ప్రజలకు పాలన చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటిస్తుంటారు. కానీ, తమ ప్రాంత ప్రజల కోసం పక్క రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమే అంటున్నారు. పక్క రాష్ట్రంలో ఒక మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించడం రాజకీయంగా ఒక వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. తమ ప్రాంతీయులు ఎక్కడ ఉన్నా వారికి అండగా ఉంటామనే సంకేతాన్ని పంపడం ద్వారా మంత్రి తన సొంత నియోజకవర్గంలో క్రేజ్ పెంచుకునే ఎత్తుగడ అమలు చేశారని అంటున్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే మంత్రి సుభాష్ ప్రజాదర్బార్, జాబ్ మేళా అంటూ హడావుడి చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఏది ఏమైనా, హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వేడిని పెంచడమే కాకుండా, ప్రజా రవాణా, సంక్షేమ పథకాలపై కూడా చర్చను రేకెత్తించింది, తన ప్రజాదర్బార్ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనను చూసి మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోనే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నగరాల్లో నిర్వహించే అవకాశం ఉందని ఆయన సంకేతాలిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ తరహా వినూత్న ప్రయత్నాలు ప్రజాసేవలో సరికొత్త ఒరవడికి నాంది పలికే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఉగ్రామ్ అద్భుతం...
# తెలంగాణ స్టార్టప్ రెడీ

హైదరాబాద్, జూలై 8

తెలంగాణకు చెందిన రక్షణ స్టార్టప్ 'ద్వీప డిఫెన్స్' డీఆర్డీవోతో కలిసి అద్భుతం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వదేశీ ఆయుధాల తయారీపై డీఆర్డీవో దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్రం కూడా రక్షణ బడ్జెట్ పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన స్టార్టప్ 7.6ఖ51 ఎంఎం క్యాలిబర్‌లో ఉగ్రం(జఉఖీంఓ) అనే దేశీ రైఫిల్‌ను అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టును కేవలం 100 రోజుల్లోనే డిజైన్ చేసి, నమూనా తయారు చేయడం రక్షణ రంగంలో వేగాన్ని పెంచింది. సాధారణంగా ఆయుధాల అభివృద్ధికి సంవత్సరాలు పట్టే పరిస్థితుల్లో ఈ వేగం ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి బలం చేకూర్చుతోంది. ఉగ్రమ్ రైఫిల్ భారత సైన్యం, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్వహించిన కఠినమైన పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఈ రైఫిల్‌ను తమ ఆయుధభండారంలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. సాధారణంగా విదేశీ ఆయుధాలపై ఆధారపడే సీఏపీఎఫ్‌కు దేశీ రైఫిల్ అందుబాటులోకి రావడంతో ఖర్చు తగ్గడం, సరఫరా భద్రత పెరగడం, నిర్వహణ సౌలభ్యం వంటి ప్రయోజనాలు ఏర్పడతాయి. డీఆర్డీవోకి చెందిన ఆయుధ పరిశోధన, అభివృద్ధి సంస్థతో స్టార్టప్ సంయుక్తంగా పని చేయడంతో ఈ వేగం సాధ్యమైంది. ప్రైవేట్‌రంగ స్టార్టప్‌లు తమ సౌలభ్యం, ఆవిష్కరణ సామర్థ్యం, త్వరిత నిర్ణయాలతో డీఆర్డీవో సాంకేతిక నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాయి. ఇది రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటుతోంది. 100 రోజుల్లో డిజైన్ నుంచి నమూనా వరకు పూర్తి చేయడం భవిష్యత్తులో అత్యవసర అవసరాలకు త్వరితంగా స్పందించే సామర్థ్యాన్ని నిరూపిస్తోంది.

ఈ విజయం రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సీఏపీఎఫ్‌కు వంటి పెద్ద సంఖ్యలో ఆయుధాలు అవసరమయ్యే బలగాలకు స్థానికంగా ఉత్పత్తి అయ్యే రైఫిల్‌లు అందుబాటులోకి రావడం వల్ల దేశీయ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో రక్షణ స్టార్టప్‌లు వృద్ధి చెందడం దేశవ్యాప్తంగా రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థను బలపరుస్తోంది. ఉగ్రం విజయం తర్వాత ఇలాంటి స్టార్టప్‌లు మరిన్ని ఆయుధాలు, సామగ్రి అభివృద్ధిలో ముందుకు రావడానికి మార్గం సుగమం అవుతోంది. డీఆర్డీవోతో సహకారం కొనసాగితే, భారత్ రక్షణ రంగంలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు సాధించే అవకాశాలు పెరుగుతాయి. ఈ మోడల్ ఇతర రంగాల్లో కూడా ప్రైవేట్ రంగం, ప్రభుత్వ సంస్థల మధ్య సహకారానికి ఆదర్శంగా నిలుస్తుంది.

# వివాదంలో పులవర్తి...

తిరుపతి, జూలై 8

: తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలు కట్టుబాటు తప్పుతున్నారు. ఆడియో లీకులు, వీడియోలు విడుదలవుతాయని తెలిసి కూడా కొందరు ఎమ్మెల్యేలు ఆవేశంతో చేస్తున్న పనులు పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారు. ఇటీవల చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒక కాంగ్రెస్ నేతతో భూ వివాదంపై రిటైర్డ్ జడ్జిపై బూతు పురాణం సంచలనంగా మారింది. వంద కోట్ల విలువైన భూమి విషయంలో తలెత్తిన వివాదమే ఈ ఫోన్ కాల్ సారాంశం. అయితే గత వైసీపీ ప్రభుత్వంపై ఎలాంటి ఆరోపణలు టీడీపీ అధినేత చంద్రబాబు చేశారో అదే తప్పిదం ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ కనపడుతున్నాయి. దీంతో రెండు ప్రభుత్వాలకు పెద్దగా తేడా ఏముందన్న ప్రశ్నలు జనాల్లో మెదులుతున్నాయి. పులివర్తి నాని తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అదీ చంద్రబాబు తొలిసారి పోటీ చేసి రాజకీయాల్లోకి వచ్చిన చంద్రగిరి నియోజకవర్గంలో గెలిచి సత్తా చాటారు. కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ టీడీపీకి గెలుపు దక్కలేదు. అలాంటి నియోజకవర్గంలో 2024లో పులివర్తి నాని ఆ బ్యాడ్ రికార్డును బద్దలు కొట్టి అందరి దృష్టిలో పడ్డారు. అక్కడ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత కొన్ని ఎన్నికలుగా గెలుస్తూ వస్తున్నారు. చంద్రగిరి తన అడ్డాగా చెవిరెడ్డి భావించారు. అలాంటి చోట గెలిచిన పులివర్తి నాని చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది. అయితే ఈ భూ వివాదంలో ఎందుకు ఇరుక్కున్నారన్నది ఇప్పటికీ టీడీపీ నాయకత్వానికి అర్థం కాని ప్రశ్నగానే ఉండిపోయింది. చంద్రబాబు, లోకేశ్ కు అత్యంత సన్నిహితుడిగా ముద్రపడినపులివర్తి నాని చంద్రగిరిలో తన పట్టును నిలుపుకునే ప్రయత్నం చేయాల్సి ఉంది. కానీ పులివర్తి నాని తొలిసారి గెలిచిన తర్వాత వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు పార్టీలోనూ చర్చనీయాంశంగా మారింది. ఒక కుటుంబానికి చెందిన భూమిని రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ స్థలం తమదేనని పులివర్తి నాని వర్గీయులు వాదిస్తున్నారు. తిరుపతిలో కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభవిజయవంతం కావడం చూసి ఓర్వలేక కొందరు ఇలా పులివర్తి నానిపై కుట్రలు పన్నుతున్నారని కూడా వారు ఆరోపిస్తున్నారు. కానీ అప్పటికే జరగాల్సిన డ్యామేజీ జరిగిపోయింది. ఒక వృద్ధ దంపతులు మీడియా ముందుకు రావడం, రిటైర్డ్ ఆర్డీవో కూడా ప్రెస్ మీట్ పెట్టి మరీ విషయాలను వెల్లడించడంతో టీడీపీకి ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబు సొంత జిల్లాలోనే భూ వివాదాలకు టీడీపీ నేతలు కేరాఫ్ గా మారుతుండటం కొంత పార్టీకి ఇబ్బందికరమైన పరిణామమేనని సీనియర్ నేతలు కూడా అంటున్నారు. మరి రానున్న కాలంలో ఎలాంటి పరిణామాలు జరుగుతాయన్నది చూడాలి.

# జడ శ్రవణ్ డబ్బులెలా వస్తున్నాయి..
# కలకలం రేపుతున్న వీడియో


గుంటూరు, జూలై 8, (

నిజమే.. మీరు చదివింది ముమ్మాటికి నిజమే. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. నేను కావాలని స్ప్రెడ్ చేస్తున్న ఫ్యాబ్రికేటెడ్ న్యూస్ అంతకంటే కాదు. ఈ విషయాన్ని స్వయంగా జడ శ్రావణ్ చెప్పారు. అది రికార్డు అయింది. యూట్యూబ్ ద్వారా బయటికి వచ్చింది. రకరకాల చర్చలకు కారణమైంది. అంతేకాదు, జడ శ్రవణ్ అసలు రంగు బయటపడుతోంది. కొద్దిరోజులుగా ఏపీ రాజకీయాలలో జడ శ్రవణ్ గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది కదా.. పైగా ఆయన ఓ మీటింగ్లో పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి.. పది ఫెయిల్ అయిన నువ్వు డిప్యూటీ సీఎం అవ్వంగా లేంది.. జడ్జి చదువుకున్న నేను డిప్యూటీ సీఎం కాకూడదా అంటూ ప్రశ్నించారు. వాస్తవానికి జడ్జి అనేది ఒక చదువు కాదు. అది ఒక ఉద్యోగం మాత్రమే. అనుభవం ద్వారానే అది ఇస్తారు. ఆ విషయాన్ని మర్చిపోయి శ్రవణ్ మాట్లాడారు. జనసేన నాయకుల చేతిలో తీవ్రస్థాయిలో విమర్శలకు గురయ్యారు. జడ శ్రవణ్ ఎప్పుడైతే ఆ విమర్శ చేశారో.. అప్పట్నుంచి జన సైనికుల చేతిలో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జడ శ్రవణ్ గురించి జనసేన నాయకులు కొత్త కొత్త వీడియోలు బయటపెడుతున్నారు. జనసేన నాయకులు బయటపెట్టిన వీడియోలలో ఒకటి మాత్రం సంచలనం కలిగిస్తోంది. ఆ వీడియో సోషల్ మీడియాలో బ్లాస్టింగ్ కు కారణమవుతోంది. ఆ వీడియోలో జడ శ్రవణ్ జగన్ గురించి చెప్పారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన మీద కేసులు వేయడానికి దాదాపు 25 కోట్ల వరకు శ్రావణ్ ఖర్చు పెట్టారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 500 కేసులు వేశానని శ్రావణ్ చెప్పుకొచ్చారు. దళిత వైద్యుడు సుధాకర్ చనిపోయినప్పుడు.. దళితుల హత్యలు జరిగినప్పుడు శ్రావణ్ ఏనాడు కూడా బయటికి రాలేదు. కనీసం బాధితుల తరఫున స్వరం కూడా వినిపించలేదు. అటువంటి వ్యక్తి 25 కోట్లు ఖర్చుపెట్టి 500 కేసులు వేసాడు అంటే నమ్మశక్యంగా లేదని జనసేన నాయకులు అంటున్నారు.

# గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో ఓవైసీ వ్యూహం..

హైదరాబాద్, జూలై 8,

ఎం ఐ ఎం చీఫ్? అసదుద్దీన్ ఓవైసీ చాలా రోజుల తర్వాత హైదరాబాద్ లో చిచ్చు రాజేశాడు. సోషల్ మీడియా వేదికగా సౌత్, వెస్ట్ హైదరాబాద్ నుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు మార్చడం అన్యాయమని, ఇది సాధారణ ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతోందని వ్యాఖ్యానించారు. గుడిమాల్కాపూర్ మార్కెట్ తరలింపును ఆధారంగా చేసుకుని, నగరంలోని వివిధ జోన్ల మధ్య వివక్ష ఉందనే పెద్ద అంశాన్ని తెరపైకి తెచ్చారు. పాతనగరం సౌత్ పరిధిలోకి, మెహదీపట్నం-కార్వాన్ పరిసరాలు వెస్ట్ పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయాలు ప్రాంతాల మధ్య అసమానతను పెంచుతున్నాయని, స్థానికుల భావోద్వేగాలను రెచ్చగొట్టాడు. ఇటీవలి సంవత్సరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, శాంతిభద్రతను మెరుగుపరచడం, శివారు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన కార్యాలయాలు, విభాగాలను రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కొత్త భవనాలకు, తూర్పు-ఉత్తర శివార్లకు మార్చింది. ఇందులో కలెక్టరేట్ సంబంధిత విభాగాలు, వక్ఫ్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయాలు, పోలీస్ నిర్వహణ కార్యాలయాలు, మార్కెటింగ్ శాఖ నోడల్ కార్యాలయాలు ఉన్నాయి. పాతనగరంలోని ఇరుకైన రోడ్లు, అధిక జనసాంద్రత వల్ల రోజూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొత్త ప్రాంతాల్లో విశాలమైన రోడ్లు, మెరుగైన కనెక్టివిటీ, ఆధునిక సౌకర్యాలు ఉండటం వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. శివార్ల అభివృద్ధి ద్వారా నగరం మొత్తం సమతుల్యంగా వృద్ధి చెందాలనేది లక్ష్యంఓవైసీ ఇలా జోన్ల వారీగా అసంతృప్తిని బయటపెడుతున్నారనేది బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయి. పాతనగరం ఎంఐఎంకు ఎప్పటి నుంచో బలమైన ఆధారం. అయితే వెస్ట్ జోన్‌లో ఐటీ కారిడార్ విస్తరణ వల్ల మెహదీపట్నం, కార్వాన్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాల్లో జనాభా మార్పులు పార్టీకి కొత్త సవాళ్లను తెస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగులు, కుటుంబాలు నివసించడం వల్ల స్థానిక సంప్రదాయ ఓటర్ల నిష్పత్తి మారుతోంది. ఈ ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు లేదా వ్యాపార కేంద్రాలు శివార్లకు తరలిపోతే, స్థానిక మైనారిటీల ఆర్థిక వనరులు దెబ్బతినడమే కాక, చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు ప్రభావితమవుతారు. గుడిమాల్కాపూర్ వంటి సాంప్రదాయ మార్కెట్లు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవి. అందుకే ప్రభుత్వం సౌత్, వెస్ట్ హైదరాబాద్‌ను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందనే భావోద్వేగ అంశాన్ని ఉపయోగిస్తున్నారు. సాధారణ పరిపాలనా మార్పులను కూడా ప్రాంతీయ వివక్షగా చిత్రీకరించడం ద్వారా, పాతనగరంలోని కొత్త ఓటర్లను, వెస్ట్ హైదరాబాద్‌లోని వ్యాపార వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకం చేయాలనేది ఓవైసీ ప్రధాన ప్రణాళిక. నగర అభివృద్ధి అంతా హైటెక్ సిటీ లేదా ఉత్తర హైదరాబాద్



వైపు మాత్రమే జరుగుతోందని, సౌత్-వెస్ట్ ప్రాంతాలను పాలకులు వదిలేస్తున్నారని బలంగా ప్రచారం చేసి, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకును రక్షించుకోవడానికి ఈ భౌగోళిక వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధానం ద్వారా స్థానిక సంఘాల్లో ఐక్యతను పెంపొందించి, ప్రత్యర్థి పార్టీల ప్రభావాన్ని తగ్గించాలనేది ఓవైసీ లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ వివాదం మరింత రాజకీయ దుమారానికి దారితీసే అవకాశం ఉంది. స్థానిక సంఘాల నుంచి నిరసనలు, ప్రజా ఉద్యమాలు రావచ్చు. ఇదే సమయంలో ప్రభుత్వం మరోవైపు నగరం మొత్తం అభివృద్ధిని నొక్కి చెప్పి, తరలింపు నిర్ణయాలను సమర్థించవచ్చు. ఓవైసీ ఈ అంశాన్ని ఎక్కువగా ఉపయోగిస్తే, ఎన్నికల సమయంలో ఓటర్ల మధ్య చర్చలు ఎక్కువవుతాయి. ఈ చర్చ నగర అభివృద్ధి, ప్రాంతీయ సమతుల్యత, రాజకీయ వ్యూహాల మధ్య సంబంధాన్ని స్పష్టం చేస్తోంది.

# ఎల్లారెడ్డిపల్లిలో చిరుత కలకలం

నిజామాబాద్

ఎల్లారెడ్డి పల్లిలో చిరుత సంచారం కలకలం రేపింది. మంగళవారం అర్ధరాత్రి చిరుత శ్రావణ్ అనే రైతు పౌల్ట్రీ ఫామ్ లోకి దూరింది. చిరుత తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో చిక్కాయి. కుక్కలు అరవడంతో చిరుత వెనుదిరిగి వెళ్లిపోయింది.

# కొడంగల్ టూ శంషాబాద్ లైన్ క్లియర్

హైదరాబాద్, జూలై 8, (

రంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మక రేడియల్ రోడ్-2 నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. శంషాబాద్-షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో పది రోజుల్లో భూములు సేకరించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. రైతులతో జరిపిన చర్చలు సఫలమవడంతో ఆర్ఆర్ యాక్ట్-2013 ప్రకారం పారదర్శక పరిహారానికి రైతులు అంగీకార పత్రాలు ఇచ్చారు. బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 81 కిలోమీటర్ల మేర నిర్మించే ఈ రహదారి వల్ల శంషాబాద్, షాద్‌నగర్ ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడార్లు వేగంగా అభివృద్ధి చెందనున్నాయి.హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతికి, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా అత్యంత కీలకమైన రేడియల్ రోడ్-2 నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు శంషాబాద్-షాద్‌నగర్ డివిజన్లలో భూసేకరణ ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ముట్‌పూర్, చుక్కమెట్, లాలాపేట్, ఉమ్మెత్యాల్, తుమ్మపల్లి గ్రామాల్లో ఈ రహదారి కోసం అవసరమైన భూములను రాబోయే పది రోజుల్లోనే పూర్తిస్థాయిలో సేకరించడానికి కసరత్తు ప్రారంభించారు.భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారిలో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, షాద్‌నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ చర్యలు తీసుకున్నారు. రైతుల తరపున ప్రతినిధులతో ఉన్నత స్థాయి సంప్రదింపులు, ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ భూసేకరణ చట్టం ఆర్ఆర్ యాక్ట్-2013 నిబంధనల ప్రకారం పారదర్శకమైన పద్ధతిలో మార్కెట్ ధరకు అనుగుణంగా తగిన పరిహారాన్ని అందజేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సానుకూల చర్చల అనంతరం భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతుల నుంచి అధికారులు అధికారిక అంగీకార పత్రాలను సేకరించారు.రేడియల్ రోడ్-2 ప్రాజెక్టును రాజధాని శివార్లలోని బుద్వేల్ నుంచి ప్రారంభించి షాబాద్, కొందూర్, పరిగి మీదుగా ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్ వరకూ మొత్తం 81 కిలోమీటర్ల మేర అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించనున్నారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే శంషాబాద్, షాబాద్ మండలాలలో ప్రతిపాదించిన పారిశ్రామిక కారిడార్లకు, కొత్తగా రాబోతున్న ఐటీ పరిశ్రమలకు అంతర్జాతీయ స్థాయి రవాణా సౌకర్యం లభించనుంది. ముఖ్యంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కార్గో టెర్మినల్ నుంచి నేరుగా షాబాద్, కొడంగల్ ప్రాంతాలల్లోని భారీ పరిశ్రమలకు అవసరమైన భారీ యంత్రాలు, ముడిపదార్థాలు, విదేశీ పరికరాలను వేగంగా, సులభంగా తరలించడానికి ఈ మార్గం అనుకూలంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.రేడియల్ రోడ్-2 నిర్మాణం పూర్తికావడం ద్వారా శంషాబాద్-షాద్‌నగర్ ప్రాంతాల మధ్య సరికొత్త పారిశ్రామిక జోన్లు ఏర్పడేందుకు అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం ఈ రెండు కీలక ప్రాంతాల మధ్య కేవలం హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా మాత్రమే పరిమిత సంఖ్యలో పరిశ్రమలు నడుస్తున్నాయి. అయితే.. ఈ నూతన ఆర్ఆర్-2 రహదారి ద్వారా అంతర్గత ప్రాంతాలైన షాబాద్, షాద్‌నగర్ డివిజన్‌లోని కొందూరు, చౌదరిగూడ వంటి గ్రామీణ మండలాల్లోకి కూడా పారిశ్రామికీకరణ విస్తరిస్తుంది. దీనివల్ల మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన కనెక్టివిటీ లభించడమే కాకుండా, స్థానిక యువతకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించి ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోనుంది.

# సెంటిమెంట్ తో కమలం వ్యూహం...

హైదరాబాద్, జూలై 8,

తెలంగాణ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ పర్యటన తర్వాత కొంత నేతల్లో సమన్వయం కనిపిస్తుంది. అలాగే సెంటిమెంట్ ను రగిలించాలని బీజేపీ నేతలు ఈ ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్లు అర్థమవుతుంది. తాజాగా బీజేపీ రాష్ట్ర నేతలు ఎంఐఎం, హైడ్రా ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. బీజేపీ చేస్తున్న విమర్శలకు ఎంఐఎం ప్రతి విమర్శలు చేస్తూ కమలం పార్టీ ట్రాప్ లో పడినట్లు కనిపిస్తుంది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే పతంగి పార్టీ విమర్శలతో బీజేపీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.. హైడ్రాను ముందర పెట్టి బీజేపీ విమర్శలకు గత కొద్ది రోజలుగా దిగుతోంది. హైడ్రా కేవలం సామాన్యులు, పేదలు జోలికి మాత్రమే పోతుందని, ఎంఐఎం నేతల ఆక్రమణల జోలికి వెళ్లడం లేదని ఆరోపిస్తుంది. బీజేపీ చీఫ్ రామ్ చందర్ రావు తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా హైడ్రాపై వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, ఎంఐఎంకు చెందిన ఆక్రమణల జోలికి వెళ్లడం లేదని బీజేపీ నేతలు ఆరోపించారు. ఫాతిమా కళాశాలను ఆక్రమించి నిర్మించారని, దానిని కూల్చివేయడంలో హైడ్రా అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారని ప్రశ్నించారు. కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే హైడ్రాను ఏర్పాటు చేసినట్లుందని అభిప్రాయపడ్డారు. హైడ్రా కొందరి నిర్మాణాలనే కూల్చివేస్తుందని, హైకోర్టు ఎన్ని తీర్పులు చెప్పినా హైడ్రా మాత్రం తన వైఖరిలో మాత్రం మార్పు తీ రావడం లేదని బీజేపీ నేతలు అంటున్నారు.. దీనికి ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. తమను భయపెట్టాలని కొందరు చూస్తున్నారని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. ఎంఐఎంకు చెందిన విద్యాసంస్థలను కూల్చివేస్తామని కొందరు బెదిరిస్తున్నారని, కానీ ఇలాంటి బెదిరింపులకు తాము భయపడేది లేదని తెలిపారు. ఫాతిమా కళాశాలపై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు. తమ విద్యాసంస్థను ఎలా కాపాడు కోవాలో తమకు తెలుసునని అన్నారు. ఒక విద్యాసంస్థను కూల్చివేస్తే వంద విద్యాసంస్థలు నిర్మిస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పారు. తమను బెదిరించి లొంగదీసుకోవాలని భావించడం అవివేకమని అన్నారు. దీంతో గ్రేటర్ ఎన్నికల వేళ సెంటిమెంట్ రగిలి హైదరాబాద్ మున్సిపల్ నగర పరిధిలో ఎక్కువ ఓటు బ్యాంకును సొంతం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి బీజేపీ ఈ వ్యూహంతో ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందన్నది చూడాల్సి ఉంది.

# అలక పాన్పు ఎక్కిన కొండా

వరంగల్, జూలై 8,

తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల మధ్య దశాబ్దాలుగా నడుస్తున్న రాజకీయ వైరం ఇప్పుడు అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది.లంగాణ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తన శాఖలో ఎమ్మెల్యేల జోక్యాన్ని కొండా సురేఖ ఆమె ప్రస్తావించారు. తాను పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షలు చేయడం ఏంటని లేఖలో ప్రశ్నించారు. మంత్రిత్వ శాఖలో ఎమ్మెల్యేల జోక్యం ఏమిటని కొండా సురేఖ నిలదీశారు. దీనిపై క్రమశిక్షణ కమిటీ చేత విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కడియం శ్రీహరి సమీక్షలు చేస్తూ... ఇతరులు సమీక్షలు చేయడం వల్ల మంత్రిత్వ శాఖలో గోప్యత ఉండదని, దాని వల్ల మంత్రులకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఇబ్బందిగా మారతాయని కొండా సురేఖ రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఆదిలోనే తుంచి వేయకపోతే ప్రతి ఒక్కరూ ప్రతి మంత్రిత్వ శాఖలోజోక్యం చేసుకునే ప్రమాదం ఉందని కూడా కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్న తనను పూర్తిగా విస్మరించి, తన శాఖా పరిధిలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించడంపై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జూలై 7, 2026 నాటి అధికారిక లేఖ ద్వారా ఆమె సీఎం రేవంత్ రెడ్డికి నేరుగా ఫిర్యాదు చేస్తూ.. కడియం శ్రీహరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది.ఈ వివాదానికి అసలు కారణం.. జూలై 6వ తేదీన హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వహించిన ప్రత్యేక సమావేశమే. మంత్రి సురేఖకు గానీ, ఆమె కార్యాలయానికి గానీ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. కడియం శ్రీహరి నేరుగా దేవాదాయ శాఖ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని పలు దేవాలయాల అభివృద్ధిపై సమీక్ష జరిపారు. అంతేకాకుండా, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, ప్రత్యేక అధికారుల బృందం ఏర్పాటు, ఒక నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలంటూ అధికారులకు ఎమ్మెల్యే స్థాయిలోనే ఆదేశాలు జారీ చేయడంపై కొండా సురేఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మాస్టర్ ప్లాన్లు, అధికారుల కమిటీల ఏర్పాటు వంటివి పూర్తిగా శాఖా మంత్రి స్థాయిలో నిర్ణయించాల్సిన అంశాలు. ఒక ఎమ్మెల్యే ఇలా సమీక్ష చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయం. ఇది కేవలం పరిపాలనా లోపం కాదు, నా రాజ్యాంగబద్ధ అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే ప్రయత్నం అని కొండా సురేఖ లేఖలో సీఎంకు కుండబద్దలు కొట్టారు.

నా దేవాదాయ శాఖలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జోక్యం సరికాదు

నాకు సమాచారం ఇవ్వకుండా అధికారులతో కడియం శ్రీహరి సమీక్ష జరిపాడు

ప్రభుత్వ పరిపాలన వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన అంశం కాబట్టి?

ఈ లేఖ ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో ఉన్న పాత గ్రూపు రాజకీయాలు మరోసారి బట్టబయలయ్యాయి. గతంలో కూడా తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను రెచ్చగొట్టి నాపై దుష్ప్రచారం చేయించారని, ఆ కుటిల ప్రయత్నాలు విఫలమయ్యాయని సురేఖ నేరుగా సీఎంకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కడియం శ్రీహరికి పార్టీలో విపరీతమైన ప్రాధాన్యత ఇస్తూ.. కనీసం సీనియర్ మంత్రి అయిన తన శాఖలోనే జోక్యం చేసుకునేలా ప్రోత్సహించడంపై ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.దేవాదాయ శాఖ మంత్రికి సమాచారం లేకుండా ఎమ్మెల్యే ఎలా సమీక్ష నిర్వహిస్తారనే దానిపై కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని, ప్రజాప్రతినిధులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ ఫిర్యాదుకు సంబంధించిన ప్రెస్ నోట్, ఫోటోలు, దినపత్రిక క్లిప్పింగులను కూడా సీఎంకు జతపరిచారు. ఒకవైపు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. సీనియర్ లీడర్లు అయిన కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య ఈ లేఖాస్త్రాల యుద్ధం ఎటు దారితీస్తుందో, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో అన్నది ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

# భారీగా పెరగనున్న ఆస్తి పన్ను

హైదరాబాద్, జూలై 8

హైదరాబాద్ మహానగర మున్సిపల్ పరిపాలనా వ్యవస్థలో గత ఏడు దశాబ్దాలలోనే ఎన్నడూ లేనంతటి అతిపెద్ద సంస్కరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 1955 నాటి పాత జీహెచ్ఎంసీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తూ.. మారుతున్న కాలం, వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా సరికొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది. ఇందులో భాగంగా ది డ్రాఫ్ట్ కోర్ అర్బన్ రీజియన్ బిల్, 2026 ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. క్యూర్ బిల్లుగా పిలుస్తున్న ఈ మార్పును హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో పౌర సేవలను మరింత వేగవంతం చేయడానికి, పరిపాలనను ఆధునీకరించడానికి ఈ చారిత్రాత్మక బిల్లును రూపకల్పన చేసినట్లుగా చెబుతున్నారు.హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోకి వచ్చే జీహెచ్ఎంసీ , సైబరాబాద్ , మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లను ఒకే సమగ్ర పరిపాలనా చట్టం కిందికి తీసుకురావడం. ప్రస్తుతం నగరంలో అర్బన్ ప్లానింగ్, రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రవాణా, ప్రజారోగ్యం, విపత్తు నిర్వహణ వంటి సేవలను వేర్వేరు విభాగాలు చూస్తుండటంతో సమన్వయ లోపం ఏర్పడుతోంది. ఈ కొత్త చట్టం ద్వారా ఈ విభాగాలన్నింటినీ అనుసంధానించనున్నారు. తద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం కావడమే కాకుండా పౌరులకు నాణ్యమైన సేవలు అందుతాయని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న యాన్యువల్ రెంటల్ వాల్యూ ఆధారిత ఆస్తి పన్ను విధానానికి ఈ బిల్లు స్వస్తి పలకనుంది. దీని స్థానంలో మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఉండే క్యాపిటల్ వాల్యూ ఆధారిత సరికొత్త ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నమూనాను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఒక స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. వీటితో పాటు జీఐఎస్ ఆధారిత అర్బన్ ప్లానింగ్, భూగర్భ యూటిలిటీల సమగ్ర నిర్వహణ, ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పౌర సేవలు, సులభతర వాణిజ్యం లో భాగంగా సింగిల్ ట్రేడ్ లైసెన్స్ విధానం, సరళీకృత భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ వంటి కీలక సంస్కరణలను ఇందులో పొందుపరిచారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే భవనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, సకాలంలో పన్నులు చెల్లించే వారికి రిబేటులు కూడా ఇవ్వనున్నారు.ఈ డ్రాఫ్ట్ అజఖీఇ బిల్-2026 ను ప్రజల అభిప్రాయాల కోసం పబ్లిక్ డొమైన్‌లో ఉంచారు. హైదరాబాద్ నివాసితులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, నిపుణులు, పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు ఈ ముసాయిదాను పరిశీలించి, తమ విలువైన సలహాలు, సూచనలను జూలై 24, 2026 లోగా సమర్పించాలని జీహెచ్ఎంసీ కోరింది. అధికారిక జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను పంపవచ్చని, వచ్చిన సూచనలను నిశితంగా పరిశీలించిన తర్వాతే బిల్లుకు తుది రూపునిచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడతామని ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ బిల్లు నగర పాలనలో కొత్త మార్పు తీసుకు రానుంది.

# బెంగలూరు తరహాలో కోకాపేట నిర్మాణాలు

హైదరాబాద్, జూలై 8,

పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ, కమర్షియల్ హబ్ శరవేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ నివేదికలు వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం.. కోకాపేట నియో-పోలిస్ ఫేజ్-2 లేఅవుట్లలో వాణిజ్య స్థలాల ధరలు చదరపు గజానికి ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు స్థాయి మార్కును తాకాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, బహుళ అంతస్తుల నిర్మాణాలకు లభిస్తున్న అనుమతులే ఇక్కడి భూములకు రెక్కలు రావడానికి ప్రధాన కారణం.ఒకప్పుడు బెంగళూరులోని ఎంజీ రోడ్ లేదా చెన్నైలోని ఓఎమ్ఆర్ ప్రాంతాలు దక్షిణాదిలోనే అత్యంత ఖరీదైన కమర్షియల్ స్థలాలుగా ఉండేవి. అయితే, గడిచిన కొద్దికాలంగా కోకాపేట పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రభుత్వ భూముల వేలం పాటలు , తాజా ప్రైవేట్ మార్కెట్ విశ్లేషణల ప్రకారం.. వాటన్నింటినీ వెనక్కి నెట్టి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఖరీదైన , అత్యున్నత స్థాయి వాణిజ్య హబ్‌గా కోకాపేట నియో-పోలిస్ అవతరించింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు ఇక్కడ తమ కార్యాలయాలను స్థాపించేందుకు పోటీ పడుతుండటంతో ల్యాండ్ వాల్యూస్ భారీగా పెరిగాయి.నియో-పోలిస్ లేఅవుట్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇక్కడ ఎలాంటి ఎత్తు పరిమితులు లేకుండా వందలాది అంతస్తులతో స్కై స్క్రాపర్ భవనాలను నిర్మించుకునే వెసులుబాటు ఉంది. దీనికి తోడు 100 నుండి 150 అడుగుల వెడల్పు గల ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , పవర్‌లైన్ నెట్‌వర్క్, ఔటర్ రింగ్ రోడ్డుకు నేరుగా ఉన్న కనెక్టివిటీ వంటి మల్టీ-బిలియన్ డాలర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇక్కడి భూములకు తిరుగులేని డిమాండ్‌ను తెచ్చిపెట్టాయి. ఈ వారం నమోదైన రికార్డు ధరలు పశ్చిమ హైదరాబాద్ శివార్ల రియల్ ఎస్టేట్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్ కు చాటిచెప్పాయి.ఈ స్థాయి రేట్లు కేవలం కమర్షియల్ ల్యాండ్స్ కే పరిమితం కాకుండా.. పరిసరాల్లోని నార్సింగి, గండిపేట, పుప్పాలగూడ వంటి మైక్రో-మార్కెట్లలోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు, లగ్జరీ విల్లాల ధరలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒకవైపు ఇన్వెస్టర్లకు ఇది భారీ లాభాలను తెచ్చిపెడుతున్నా.. సాధారణ, మధ్యతరగతి కొనుగోలుదారులకు పశ్చిమ హైదరాబాద్ ప్రాపర్టీలు మరింత భారంగా మారనున్నాయి

=============

# హైదరాబాద్‌కు క్యూ కడుతున్న ఇంటర్నేషనల్ వర్శిటీలు..

హైదరాబాద్, జూలై 8,

తెలంగాణ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 15 విదేశీ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇప్పటికే అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో, యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లండన్ యూజీసీకి దరఖాస్తు చేసుకోగా.. మరికొన్ని వర్సిటీలు సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ విదేశీ క్యాంపస్‌ల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడంతో పాటు, మేధో వలసలు తగ్గి స్థానికంగానే ఉద్యోగ, పరిశోధన అవకాశాలు లభించనున్నాయి.ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ రంగాల్లో అంతర్జాతీయంగా దూసుకుపోతున్న హైదరాబాద్ నగరం త్వరలోనే అంతర్జాతీయ ఉన్నత విద్యా రంగానికి కూడా గ్లోబల్ హబ్‌గా మారబోతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం 2020తో పాటు, యూజీసీ ప్రకటించిన నూతన సడలింపులు భారత్‌లో విదేశీ వర్సిటీల ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేశాయి. ఈ అనుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుంటూ వివిధ దేశాలకు చెందిన సుమారు 15 ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి క్యూ కడుతున్నాయి. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఉన్న అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, శాంతిభద్రతలు, నివాసయోగ్యమైన వాతావరణం అంతర్జాతీయ సంస్థలను ఇటువైపు ఆకర్షిస్తున్నాయి.ఇప్పటికే ఈ ప్రక్రియలో భాగంగా అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో, యూకేకు చెందిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తమ క్యాంపస్‌ల ఏర్పాటు కోసం యూజీసీకి అధికారికంగా దరఖాస్తులు కూడా చేసుకున్నాయి. ప్రస్తుతానికి ఈ విశ్వవిద్యాలయాలన్నీ ప్రైవేట్ భాగస్వామ్యంతోనే స్వతంత్ర ప్రాంగణాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన ఒక ప్రముఖ వర్సిటీ వచ్చే విద్యాసంవత్సరం నుంచే క్లాసులు ప్రారంభించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం ఐటీ కారిడార్ గచ్చిబౌలిలోని ఒక భారీ కమర్షియల్ టవర్‌లో కొన్ని అంతస్తులను లీజుకు తీసుకునేందుకు ప్రభుత్వ వర్గాలతో చర్చలు జరుపుతోంది. తాత్కాలికంగా ఇక్కడ ప్రారంభించి భవిష్యత్తులో ప్రయోగశాలలు, స్పోర్ట్స్ అకాడమీలతో కూడిన శాశ్వత క్యాంపస్‌ల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది.మరికొన్ని టాప్ వర్సిటీలు కూడా క్యాంపస్‌ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికాకు చెందిన పర్డ్యూ యూనివర్సిటీ, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రతినిధులు ఇప్పటికే ప్రభుత్వ ఉన్నతాధికారులతో ప్రాథమిక సంప్రదింపులు పూర్తి చేశారు. అదేవిధంగా.. యూకేకు చెందిన బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ, ఆస్ట్రేలియాకు చెందిన వెస్ట్రన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం ఇక్కడ ప్రత్యేకంగా క్రీడలు, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన స్పెషలైజ్డ్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. వీటితో పాటు న్యూ కాజిల్ యూనివర్సిటీ, చిచెస్టర్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్, న్యూజిలాండ్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ వైకాటో ప్రతినిధులు కూడా విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి తమ ప్రతిపాదనలను సమర్పించారు.తెలంగాణ నుంచి ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల కోసం వేల సంఖ్యలో విద్యార్థులు కోట్లాది రూపాయల ధనాన్ని వెచ్చించి అమెరికా, యూకే, కెనడా వంటి దేశాలకు వలస వెళ్తున్నారు. అంతర్జాతీయ స్థాయి విద్య ఇక్కడే అందుబాటులోకి రావడం వల్ల అక్కడకు వెళ్లే అవసరం ఉండదు. ఈ క్యాంపస్‌ల నిర్మాణాల ద్వారా రాష్ట్రంలోకి భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రానున్నాయి. అంతేకాకుండా, బోధన, బోధనేతర రంగాల్లో, ఐటీ సపోర్ట్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పరిశ్రమలకు సమీపంలో ఈ క్యాంపస్‌లు ఉండటం వల్ల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ కార్పొరేట్ ప్రాజెక్టులు సులభంగా దక్కుతాయి.పరిశోధనల విషయానికొస్తే, విదేశీ వర్సిటీలు కేటాయించే భారీ రీసెర్చ్ ఫండ్స్ స్థానిక పీహెచ్‌డీ విద్యార్థులకు వరంగా మారనున్నాయి. హైదరాబాద్‌లోని ఐఐటీ, బిట్స్ పిలానీ, సెంట్రల్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి ఈ గ్లోబల్ వర్సిటీలు సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశం ఉంది.

# ఎంజీ యూనివర్సిటీలో విద్యార్థినుల ఆందోళన

నల్గొండ

నల్గొండ పట్టణంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థినిలు అర్ధరాత్రి అందోళనకు దిగారు. హాస్టల్ బాత్ రూముల్లో నీటి కొరత ఉందంటూ వీసీ నివాసం ముట్టడించారు. రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. వీసీ బయటకు వచ్చే వరకు కదిలేది లేదన్నారు. రెండు గంటలుగా వీసీ నివాసం ఎదుటే విద్యార్థినుల బైఠాయించారు. విద్యార్థినుల నిరసనకు ఏబీవీపీ కార్యకర్తలు మద్దతు తెలిపారు. క్యాంపస్ లోకి అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులను పిలిపించడం ఏంటని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో? విద్యార్థినిలు యూనివర్సిటీ అధికారులు, పోలీసులతో తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగారు.

# బాపట్లలో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.. వాహనం సీజ్! ?

## కాకుమాను నుంచి తరలిస్తుండగా సివిల్ సప్లైస అధికారుల మెరుపు దాడి.. డ్రైవర్ పరార్.

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం సీజ్అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్నీ బాపట్ల సివిల్ సప్లైస్ అధికారులు గురువారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు సి ఎస్ డీ టి ఫణి కుమార్ తెలిపారు.కాకుమాను వైపు నుండి మూలపాలెం మీదుగా బాపట్ల వైపు వస్తున్న రేషన్ బియ్యం కలిగిన అశోక లైలాండ్ మినీ లారీ ని రైలుపేట లోని జమేధర్ పేట వద్ద పట్టుకున్నట్లూ పేర్కొన్నారు.అధికారులను చూసి డ్రైవర్ పరార్ అయినట్లు చెప్పారు.వాహనం పాలపర్తి వెంకట రావు, ఇటీకం పాడు, రోడ్డు పొన్నూరు పేరుతో వాహనం రిజిస్ట్రేషన్ అయి ఉందన్నారు.స్తానిక రైస్ మిల్లుకు బియ్యాన్ని చేరవేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఐతే ఇక్కడి రైస్ మిల్లులో కొన్నాళ్లుగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతున్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న జిల్లా సివిల్ సప్లైస్ అధికారి జగన్మోహన్ రావు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ముమ్మర తనిఖీ లు నిర్వహిస్తున్నారు.ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న,నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి లోకేష్

తిరుపతి: జూలై 8

తిరుపతి భూపాల్ హౌసింగ్ లోని టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కే.గౌతమి శ్వేత నివాసాన్ని గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. కాబోయే నూతన వధూవరులు ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కే.గౌతమి శ్వేతలను మంత్రి లోకేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సమక్షంలో వధూవరులు ఉంగరాలు మార్చుకున్నారు. గురువారం రాత్రి తిరుమలలోని శ్రీ శృంగేరీ శారద పీఠంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతల వివాహం జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఇద్దరూ కలిసిరండి.. మంత్రి జూపల్లి

కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై నేను స్పందించాను. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని వాస్తవాలు చెప్పానుని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నా వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ హరీష్ రావు గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వస్తానన్నారు.× అందుకే చెబుతున్నా? బావ?బామ్మర్ది ఇద్దరూ కలిసి గన్పార్క్కు రండి. నేను కూడా గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వస్తున్నాను. మీరిచ్చిన సవాల్కు అక్కడే, ప్రజల ముందే వాస్తవాలతో సమాధానం చెబుతాను. × బావ ఒకచోట? బామ్మర్ది మరోచోట మాట్లాడటం ఎందుకు? ఇద్దరూ కలిసి గన్పార్క్కు రండి. మీ ఇద్దరికీ ఒకేసారి అక్కడే సమాధానం ఇస్తానని అన్నారు.

## పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ సేవలు ఎనలేనివి..

### నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.

చిలకలూరిపేట జూలై 8

నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ ద్వారా బంగారు వ్యాపారి పఠాన్ యూసుఫ్ చేస్తున్న సేవలు అమూల్యం అని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. 02-07-2026 గురువారం ఉదయం తొమ్మిది గంటలకు దాసరి సురేష్ అనే వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ యూసుఫ్ ఆర్థిక సహాయంతో రావు సుబ్రహ్మణ్యం చేతులమీదగా అందించారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరికూటి నాగేశ్వరావు, పులుగుజ్జు మహేష్,జనసేన పార్టీ నాయకులు ముత్యాల బాబు ప్రముఖ న్యాయవాది సాపా ఆదినారాయణ,కాపుసంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్, గట్టా మెడికల్స్ అధిపతి గట్టా రమేష్,తన్నీరు సురేష్, గంటా పాపారావు,రావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు.

## మీడియాకు అనుమతి నిరాకరణ.. కంచన్బాగ్ పోలీసుల తీరుపై విమర్శలు

హైదరాబాద్

తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ మరియు ఖీూ ప్రవీణ్ కుమార్ను, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి కంచన్బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించిన నేపథ్యంలో, అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీస్ స్టేషన్ ప్రధాన గేటుకు తాళం వేసి, మీడియా సిబ్బందిని లోపలికి అనుమతించకుండా అడ్డుకోవడం జరిగింది.

అదే సమయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కూడా స్టేషన్లోకి వెళ్లనివ్వకపోవడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించేందుకు వచ్చిన మీడియాను అడ్డుకోవడం సరైంది కాదని పలువురు మీడియా ప్రతినిధులు అభిప్రాయపడగా, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల తీరు పట్ల కార్యకర్తలు ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేసారు.

## దుండిగల్ లో స్థానికుల ధర్నా

మేడ్చల్

కుత్బుల్లాపూర్ మల్లంపేట్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దుండిగల్ మునిసిపల్ సర్కిల్ మల్లంపేట రహదారి పై స్థానికులు ధర్నా చేపట్టారు.. మల్లంపేట ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి బాచుపల్లి పోయే రహదారి పై ఫ్లెక్స్ లు, ప్లే కార్డు చేపట్టి పాదయాత్ర చేస్తూ మాకు న్యాయం కావాలి,ఓల్డ్ హైదరాబాదు రోడ్డు ను ఓపన్ చేసి మల్లంపేట గ్రామాన్ని కాపాడాలంటూ ప్లే కార్డ్ చేతబూని దర్నా చేసారు...

మాకు పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు ఉండాలని,,,ఒక వేళ కొత్త ప్లాన్ ప్రకారం రోడ్డు సవరణలు చేస్తే మేము నష్టపోతాము,,నాకు న్యాయం కావాలి,,మాస్టర్ ప్లాన్ ప్రకారం మాకు 3 రోడ్డు ఉన్నాయి,,చుట్టుపక్కల ఉన్న అపార్ట్మెంట్ మరియు గేటెడ్ కమ్యూనిటీ వాళ్ళతో మాకు ట్రాఫిక్ ఇబ్బందులు చాలా ఉన్నాయి కావున పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు కావాలని ధర్నా చేశారు.యడం జరుగుతుంది

# తెనాలి లో దొంగతనాలకు తెగబడుతున్న నిందితుల అరెస్ట్

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

తెనాలి జూలై 8

తెనాలి లో జరిగిన చోరీ కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ తెనాలి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ షాప్ తాళాలు బద్దలు కొట్టి దొంగతనం జరిగినట్లుగా కేసు నమోదు అయింది. తెనాలి రూరల్ లో కూడా ఇదే విధంగా ఇంటి తాళాలు బద్దలు కొట్టి దొంగతనకి తెగబడ్డారు. ఈ రెండు కేసులు దర్యాప్తులో చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామానికి చెందిన వేజెండ్ల జోసెఫ్ అనే నిందితుడు ఈ రెండు దొంగతనాలకు పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు.

సీఐ నాయిబ్ రసూల్ కి రాబడిన సమాచారం మేరకు వేజెండ్ల జోసెఫ్ ని అరెస్టు చేశాము.. అతను వద్ద నుంచి 178 గ్రాములు బంగారము రెండు లక్షల రూపాయల నగదును, ముత్తూట్ ఫైనాన్స్ 51 గ్రాముల బంగారు ఆభరణాలను తనఖా పెట్టీ తెచ్చిన నాలుగు రసీదులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

నిందితుడు కారు డ్రైవర్ గా పనిచేస్తూ దొంగతనాలకు తెగబడుతున్నాడు. జోసెఫ్ కి సహాయం చేసే బేతపూడి సురేష్, దావలి పవన్ తేజ, దావాలి వంశీ, అనే మరో ముగ్గురు నిందితులను కూడా అరెస్ట్ చేశామని అన్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమం పై కలెక్టర్ సమావేశం

ఖమ్మం జూలై 8




ఖమ్మంకలెక్టరేట్ మిటింగ్ హాల్ నందు జిల్లాకలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూఎఖీ) కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.

ప్రతి అర్హమైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షిస్తూ, ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూఎఖీ) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను దాదాపు పంపిణీ పూర్తి చేశామని, వాటిని తిరిగి సేకరించి ఆన్లైన్లో నమోదు చేసే డిజిటైజేషన్ ప్రక్రియను చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు (ఃఒంబ), బూత్ లెవల్ అధికారులు (ఃఒూబ), ప్రజలు సమిష్టిగా సహకరించాలని కోరారు.

గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఓటరికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వ్యక్తిగత వివరాలను సక్రమంగా అందించడం ద్వారా ఎన్నికల జాబితాల శుద్ధీకరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అన్మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధృవీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని సమర్పించాలని, అవసరమైన పత్రాలు సమర్పించిన వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో పొరపాట్లు ఉన్నా తప్పనిసరిగా అభ్యంతరాలు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని ప్రజలకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, ఎవరి ఓటు హక్కు కోల్పోకుండా చూసే బాధ్యత అందరికీ ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

రాజకీయ పార్టీలు తమ ప్రతి బీఎల్ఏ సంబంధిత పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని తెలిపారు. బీఎల్వోలు, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎల్వోలకు అదనపు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు వెల్లడించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా పునాది అని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పిలుపునిచ్చారు.

==========================

## డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాచలం జూలై 8

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో జరుగుతున్న డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ములకలపల్లి గ్రామంలో 160 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటివరకు 22 ఎకరాల సర్వే పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, భూసేకరణ సర్వేలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు.

ప్రతి భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత



ఆస్తుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమావేశం

### పాల్గొన్న కలెక్టర్, వివిధ పార్టీల ప్రతినిధులు

ములుగు జూలై 8

రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారు తన ఛాంబర్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు 98.96 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, 25.79 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, వివరాలు నింపే ప్రక్రియలో, ఓటర్ల నుంచి తిరిగి ఫారాలను స్వీకరించడం లో బీఎల్వోలకు రాజకీయ పార్టీల బీఎల్ఏలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

ములుగు జూలై 8

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు నెలవారి తనిఖీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు.గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.

అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలి

జగిత్యాల జూలై 8

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. జూలై 8న జగిత్యాల మున్సిపల్ 8వ వార్డులో పారిశుద్ధ్యం, డ్రై డే, యాంటీ లార్వా చర్యలు మరియు ఫీవర్ సర్వేలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేసి పాత టైర్లు, కూలర్లు, పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల నివారణకు యాంటీ లార్వా స్ప్రేలు, ఆయిల్ బాల్స్ వాడాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్గున్యా, మలేరియా వంటి వ్యాధులు పరిసరాల పరిశుభ్రతతోనే నియంత్రించవచ్చని, "మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరేలా ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలని కూడా ఆయన తెలిపారు.

## స్కూలు, ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్

మెట్ పల్లి జూలై 8 మెట్పల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం, ప్రభుత్వ వైద్యశాల పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించేందుకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, పనుల్లో ఎలాంటి రాజీ వద్దని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తహసీల్దార్, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## మిట్టపల్లి బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

సిద్దిపేట జూలై 8

రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురుకుల యాజమాన్యాలను ఆదేశించారు.


సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నం, వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ తమాట, ఫ్రైడ్ గుడ్డు కూర, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. వెజిటేబుల్ బిర్యాని నాణ్యత పరిశీలిస్తూ బిర్యానీ నాణ్యత చాలా బాగుందని అభినందించారు. ఇలాగే రోజు వారిగా కామన్ డైట్ మెనూ పాటిస్తున్నారా, చేసిన ప్రతి వంటకం రుచిగా ఉంటుందా అనీ ఆరా తీశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కూరగాయలు, వంట సరుకులు కొలత ప్రకారం తీసుకోవాలని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజన ప్రక్రియను ప్రిన్సిపల్ లేదా ఒక ఉపాద్యాయులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వంటగది, డైనింగ్ హాల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గురుకుల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా, దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

=====================

## సర్ కార్యక్రమం ను పరిశీలించిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ

పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి, జూలై 07:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం ను మండలం



లోని రంగసముద్రం సచివాలయం వెళ్లి అక్కడ సర్ జరుగుతున్న తీరును పరిశీలించి , ఎన్యూమరేషన్ ఫార్మ్లు ప్రజల కు చేర్చి ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడం జరిగింది . పార్టీ నుండి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు నాగేంద్ర ,బీజేపీ జనరల్ సెక్రటరీ దుల్ల శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యక్షుడు చెన్నయ్య , కిసాన్ మోర్చా నాయకుడు తమ్మిశెట్టి రమణ , మండల నాయకుడు రామస్వామి ,నాగరాజు , గురు ,జిల్లా కార్యదర్శి పండరి తదితరులు పాల్గొన్నారు .

## కలెక్టరేట్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఎస్ఐఆర్ నమోదు శిబిరం..!

కడప, జూలై 8(భారత శక్తి ): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సౌలభ్యం కోసం బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్యూమరేషన్ ఫారం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక ఎస్.ఐ. ఆర్. నమోదు ప్రక్రియను కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడమైనదన్నారు. విధి



నిర్వహణలో నిమగ్నమై ఉండే ఉద్యోగులు తమ నివాసాల వద్ద బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) సకాలంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సులభంగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలోనే ప్రత్యేక నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ప్రత్యేక శిబిరంలో సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు అధికారులు నేరుగా అందజేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు డీఆర్వో పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి గంగయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన 58 మందికి నియామక పత్రాలు అందజేత

కడప, జూలై 8(భారతశక్తి) : ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. నిబద్ధతతో పనిచేస్తూ.. కుటుంబాలకు ఆసరాగా నిలవాలని.. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు.కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కారుణ్య పథకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 58 మందికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన వారు ఇంట్లో పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ ఇటు ఉద్యోగ ధర్మాన్ని, అటు ఇంటి బాధ్యతలను మరువకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్ లో ప్రభుత్వ ఉద్యోగిగా నిర్వర్తించగలిగే విధులపై పూర్తి స్తాయి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎక్కడా కూడా అక్రమార్జనకు ఆశపడకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ ఉద్యోగ ధర్మంలో గౌరవాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కలెక్టరేట్ ఏ.ఓ. గంగయ్య, ఉద్యోగాలు పొందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలను మీడియా వెల్లడించాలి.

## -సోషల్ మీడియా పరిధి హద్దులు ప్రమాదం

### -ఐ జె యు సదస్సులో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

భద్రాచలం, జూలై 08 (భారతశక్తి):

ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను మీడియావ్ వెల్లడించాలనీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె . శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సోషల్ మీడియా ప్రజల మనోభారాలను తీర్చలేదని ఆయన అన్నారు. టి యు డబ్ల్యు జే (ఐ జె యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో "సమాజం పై సోషల్ మీడియా ప్రభావం అనే అంశం పై సదస్సు నిర్వహించారు. టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో మునుముందు ఉంటాయనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చుని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరవ్ లో పత్రికల మనుగడఅంతరించిపోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉ



పయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచుకోవచ్చుని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు . భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో మునుముందు ఉంటాయనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చుని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరప్ లో పత్రికల మనుగడ అంతరించిపోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచుకోవచ్చుని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు . భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. ఐ జెయు జాతీయ సెక్రెటరీ జెనరల్ సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, ఐ జె యు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బివి రమణా రెడ్డి, టి యు డబ్ల్యు జే (ఐ జె యు ) రాష్ట్ర కమిటీ సభ్యులు వేణు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జె వి రత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, కోశాధికారి చీమకుర్తి కుర్తి శ్రీనివాసరావు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆర్ నవీన్ కార్యదర్శి నాగేంద్ర కోశాధికారి రాజేష్ తో పాటు పలువురు జర్నలిస్ట్ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరస్పర రాజీతో సమయం, ఖర్చు ఆదా:

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ.





భారత శక్తి న్యూస్, రాజన్న సిరిసిల్ల, జూలై 8:

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకుంటే ఇరుపక్షాలకు సమయంతో పాటు ఆర్థిక భారం తప్పుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ పేర్కొన్నారు. దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి కక్షిదారులకు దీని ద్వారా ఉపశమనం లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల 18న నిర్వహించనున్న 'స్పెషల్ లోక్ అదాలత్' నిర్వహణపై జిల్లా న్యాయవాదులు, బ్యాంకు అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం (ఎన్ఐ యాక్ట్) కింద నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న (18.07.2026), అలాగే నవంబర్ 21న (21.11.2026) ప్రత్యేక లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలోని చెక్ బౌన్స్ (ఎన్ఐ యాక్ట్) కేసులకు సంబంధించిన ఫిర్యాదుదారులు, ప్రతివాదులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు, న్యాయవాదులు, కక్షిదారులు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ ఇన్‌చార్జ్ కార్యదర్శి పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్. వెంకటయ్య, పలువురు న్యాయవాదులు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఎస్ఐఆర్ నమోదు శిబిరం..!

కడప, జూలై 8(భారత శక్తి ): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సౌలభ్యం కోసం బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్యూమరేషన్ ఫారం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక ఎస్.ఐ. ఆర్. నమోదు ప్రక్రియను కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడమైనదన్నారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే ఉద్యోగులు తమ నివాసాల



వద్ద బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) సకాలంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సులభంగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలోనే ప్రత్యేక నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక శిబిరంలో సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్ఓలకు అధికారులు నేరుగా అందజేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు డీఆర్వో పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి గంగయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతతో రైతులు అధిక దిగుబడులు సాధించాలి: జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిభ బయోటెక్

### --కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక సహకార కార్యక్రమం ప్రారంభం

వీరపునాయుని పల్లి, జూలై 8(భారత శక్తి ): వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అన్నారు.బుధవారం వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలోని "ప్రతిభ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్" ఆధ్వర్యంలోని "ఆర్ఎం కిసాన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్" మరియు "కృషి విజ్ఞాన కేంద్రం--బారామతి" మధ్య సాంకేతిక సమాచార పరస్పర అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి ప్రారంచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, సమతుల్య పోషక నిర్వహణ, సేంద్రియ సాగు, నీటి పొదుపు సాంకేతికతలు, సమగ్ర పంటల యాజమాన్య విధానాలను రైతులు అవలంబించాలని కలెక్టర్ సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పచేస్తే వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి శాస్త్రవేత్తల సూచనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.ప్రతిభ బయోటెక్ సంస్థ రైతాంగ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 2023లో వీరపునాయునిపల్లె మండలం పాలగిరి గ్రామంలో 95 ఎకరాల విస్తీర్ణంలో ఆర్ఎం కిసాన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందని, దేశ రైతాంగానికి శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానాన్ని చేరవేయాలనే లక్ష్యంతో ఈ పరిశోధన, శిక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు.ఆర్ఎం కిసాన్ సెంటర్‌లో రైతులకు పూర్తిగా ఉచితంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సేంద్రియ వ్యవసాయం, పోషక పదార్థాల సమతుల్య వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల నిర్వహణ, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. రైతుల ఆదాయం పెంచే వినూత్న వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా పరిచయం చేయడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.అలాగే కృషి విజ్ఞాన కేంద్రం--బారామతి శాస్త్రవేత్తలతో సాంకేతిక సహకారానికి శ్రీకారం చుట్టడం ద్వారా అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులపై నిపుణుల మార్గదర్శకంతో రైతులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ భాగస్వామ్యం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ దాదాపు 16 రాష్ట్రాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సహజ, సేంద్రియ, స్థిరమైన వ్యవసాయ విధానాలపై రైతులకు నిరంతరం శిక్షణ అందిస్తున్న ఆర్ఎం కిసాన్ ప్రతినిధుల బృందం, మన జిల్లాలో కూడా రైతులకు సమగ్ర వ్యవసాయ సేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో నవీన ఆవిష్కరణలకు వేదికగా ఆర్ఎం కిసాన్ సెంటర్ అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, స్థానిక నాయకులు పుత్తా నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవి చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లలో పీపీపీ విధానం వద్దు.

## ప్రజల ఆస్తుల వివరాలు ప్రైవేటుకు అప్పగించొద్దు

### 'ఎక్స్' వేదికగా సీఏఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్

విజయవాడ, జూలై 8(భారత శక్తి ):

రిజిస్ట్రేషన్ శాఖలో పబ్లిక్--ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానంలో ప్రతిపాదిస్తున్న 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' ఏర్పాటు ఉత్వర్వు (ఏపీ ప్రభుత్వ రెవిన్యూ (రిజిస్ట్రేషన్-1) శాఖ జీవో ఎంఎస్ నెం. 396 తేది : 30-6-2026)ను తక్షణం రద్దు చేయాలని, రిజిస్ట్రేషన్ సేవలను పూర్తిగా ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే నిర్వహించాలని కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ (సీఏఎఫ్) రాష్ట్ర



అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం, చీఫ్ సెక్రటరీలకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసిన వినతిపత్రంలోని వివరాలను బుధవారం ఆయన మీడియాకు వివరించారు. స్థిరాస్తుల కొనుగోలు, విక్రయాలు, వీలునామాలు, వారసత్వ ఆస్తుల పంపిణీ మొదలగు అత్యంత గోప్యమైన సమాచారాన్ని ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టడం ప్రజల గోప్యతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన పేర్కొన్నారు. ప్రజల వ్యక్తిగత, ఆర్థిక వివరాల భద్రత విషయంలో అనేక అనుమానాలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (సి) ప్రకారం ముఖ్యమైన విధానాలను రూపొందించినపుడు, ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాలను ప్రకటించేప్పుడు అందుకు సంబంధించిన వాస్తవాలను బహిర్గతం చేయాలి అందుకు విరుద్ధంగా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం అత్యంత హేయమని చర్యని ఆయన ధ్వజమెత్తారు.

ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలులో ఉన్న పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఇ) విధానం ద్వారా ప్రజలు స్వయంగా తమ డాక్యుమెంట్లు నమోదు చేసుకునే అవకాశం ఇప్పటికే ఉందని, అలాంటప్పుడు కొత్తగా సేవా కేంద్రాల పేరిట ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సేవా కేంద్రాల్లో దళారుల ప్రమేయం ఉండదనే హామీ ఎవరూ ఇవ్వలేరని, పైగా ఒక్కో డాక్యుమెంట్కు రూ.2 వేల వరకు అదనపు రుసుము వసూలు చేయడం ప్రజలపై మరో ఆర్థిక భారం అవుతుందని విమర్శించారు. డాక్యుమెంట్ రైటర్ను కక్షిదారులు వ్యక్తిగత సహాయకుడిగా నమ్మి వివరాలన్నీ చెప్పి రాయించుకుంటారు. అదే ప్రభుత్వం ఏర్పాటు చేసిన మనిషి (సంస్థ) అయితే అన్ని విషయాలు చెప్పలేని నిశ్శహాయ దుస్థితి నెలకొంటుందన్నారు. పైగా ఇప్పుడు ఆస్తి కొనుగోలు చేసినా, అమ్మినా డాక్యుమెంట్లో రాసే ధర వేరు. బయట ఇచ్చే ధనం వేరు. ఇది బ్లాక్ అండ్ వైట్లో ఉంటుంది. ఇది జగమెరిగిన సత్యం. ఇలాంటివన్నీ సేవా కేంద్రాల్లో చర్చించలేని, ప్రశ్నించలేని అంశాలని పారదర్శకత అని చెప్పినా అక్కడ పాటించలేరన్నారు. పీపీపీ అనగానే ఏదో ఒక ప్రైవేటు సంస్థ కాంట్రాక్టు తీసుకుంటుంది. ఆ సంస్థకు చెందిన ఉద్యోగులు సేవా కేంద్రాల్లో సక్రమంగా విధులు నిర్వహిస్తారని చెప్పలేం. సమర్పించిన ఆస్తుల వివరాలు వేరే వ్యక్తులకు చేరవేయకుండా ఉంటారని విశ్వసించలేమని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం పాస్పోర్ట్ సేవా కేంద్రాలతో రిజిస్ట్రేషన్ సేవలను పోల్చడం సరికాదని వెంకటరమణ అన్నారు. పాస్పోర్ట్ సేవల్లో వ్యక్తిగత ధృవీకరణ మాత్రమే ఉండగా, రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో కోట్ల రూపాయల విలువైన ఆస్తుల వివరాలు, కుటుంబ, ఆర్థిక సమాచారం మొదలగు అత్యంత సున్నితమైన పత్రాలు ఉంటాయని చెప్పారు. ఇటువంటి సమాచారాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలోని అనేక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇప్పటికీ సొంత భవనాలు లేకపోవడం, అవసరమైన మౌలిక వసతులు కూడా సరిగా లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముందు ఉన్న కార్యాలయాలను బలోపేతం చేసి, అవసరమైన ఉద్యోగులు, పరికరాలు, సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సేవా కేంద్రాలను పీపీపీ విధానంలో కాకుండా పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రజల ప్రయోజనాలు, గోప్యత, విశ్వసనీయతకు భంగం కలగకుండా ప్రభుత్వం 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' ఏర్పాటు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఫిట్నెస్ నిర్ధారణ కేంద్రాలను థర్డ్ పార్టీకి అప్పగించేసి తప్పు చేసిందని, తాజాగా రిజిస్ట్రేషన్ల శాఖ, మున్సిపాలిటీ సేవలను కూడా ప్రైవేటు పరం చేయడానికి చర్యలు చేపట్టడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆ వినతిపత్రంలో కాండ్రేగుల వెంకటరమణ అన్నారు.

# మీడియా మత్తు గంజాయి కంటే ప్రమాదకరమా! - మేడా శ్రీనివాస్

## కొన్ని మీడియా ధోరణులపై ఆందోళన వ్యక్తం చేసిన మేడా శ్రీనివాస్

రాజమండ్రి, జూలై 8(భారత శక్తి ):కొన్ని మీడియా సంస్థల వార్తల ప్రదర్శన, ప్రాధాన్యత క్రమం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, వైద్యం, మానవ హక్కులు, పరిశుభ్రమైన తాగునీరు వంటి కీలక అంశాల కంటే సంచలనాత్మక, వినోదాత్మక అంశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందన్నారు.

కొన్ని మీడియా సంస్థలు సామాజిక ప్రయోజనం కంటే సంచలన కథనాలకే ఎక్కువ స్థలం కేటాయించడం వల్ల యువత దృష్టి అసలు సమస్యల నుంచి మరలుతోందని పేర్కొన్నారు. నేరాలు, అసాంఘిక శక్తులు, వివాదాస్పద అంశాలకు అధిక ప్రచారం ఇవ్వడం వల్ల వాటి ప్రభావం యువతపై ప్రతికూలంగా పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

ప్రజలకు ఉపయోగపడే వార్తలు, సమాజ అభివృద్ధికి దోహదపడే కథనాలు, ప్రజా సమస్యలపై చర్చలు పెరగాలని సూచించారు. జర్నలిజం ప్రజాస్వామ్యంలో అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని, అది ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

కొన్ని మీడియా సంస్థల పనితీరు కారణంగా జర్నలిజంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని పేర్కొంటూ, సంచలనాలకు బదులుగా నాణ్యమైన, బాధ్యతాయుతమైన, వాస్తవాధారిత కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి మీడియాకు ఉందని, ఆ శక్తిని ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలని అన్నారు.



జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తి అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నాణ్యమైన మీడియాను ప్రోత్సహించడంతో పాటు జర్నలిస్టులకు వేధింపులు లేకుండా భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సందేశం:

మీడియా, జర్నలిజం విలువలను కాపాడుకుందాం.

బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని ప్రోత్సహిద్దాం.

ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే వార్తలకు తోడ్పడుదాం.

-- మేడా శ్రీనివాస్

ఎం.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.ఏ. (జర్నలిజం), ఎం.ఏ. (ఎం.జె.ఎం.సి.)

అధ్యక్షులు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెల్ : 9348777222.

# ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు

## -దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి:
## -సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

మెదక్ జిల్లా కౌడిపల్లి, జులై 08 (భారత శక్తి న్యూస్): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కౌడిపల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హయాంలో



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో మరపురాని సేవలు అందించారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలు లక్షలాది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలబ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, సింగూరి దేవేందర్, గుడ్డంల శరత్, మెగావత్ రమేష్, గ్రామ పెద్దలు పుండరీకం గౌడ్,సత్యనారాయణ గౌడ్, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్తా, రాగుల భూమయ్య పటేల్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సువిద్య హైస్కూల్లో మాక్ ఎన్నికలు

జగిత్యాల, జులై 8 (భారత శక్తి ప్రతినిధి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో జగిత్యాల పట్టణంలోని రాంబజార్లో ఉన్న సువిద్య స్మార్ట్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ మాక్ ఎన్నికలను నిర్వహించారు. స్కూల్ లీడర్, ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ, డిసిప్లిన్ కమాండర్ తదితర పదవులకు విద్యార్థులు పోటీ చేయగా, బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటు విలువ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల బాధ్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళులు

జగిత్యాల, జులై 8 (భారత శక్తి ప్రతినిధి):



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌక్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్, మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు, జిల్లా కాంగ్రెస్ నేత శెట్టి రంగారావు జన్మదిన వేడుకలు

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జూలై 08: మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు పుట్టినరోజు వేడుకలు రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో శరత్ క్యాంప్ ఆఫీస్ నందు బుధవారం జరిగాయి. ఈ జన్మదిన వేడుకలో అన్ని రాజకీయ పార్టీల నేతలు, మున్నూరు కాపు పెద్దలు, బంధు మిత్రులు, పాత్రికేయులు పాల్గొన్నారు.



డి సి సి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, దీపక్ చౌదరి, టి దయాకర్ రెడ్డి,శీలంశెట్టి వీరభద్రం, కనకం జనార్దన్, మదూరీ పూర్ణ చందర్ రావు, పగడాల మంజుల, కనిశెట్టి నర్సయ్య,సముద్రాల శ్రీనివాసరావు, బచ్చు విజయ్, తాళ్లూరి హనుమంతరావు, ముత్యం ఉప్పలరావు, బైరిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్,తోట రమేశ్,మాటేటి కిరణ్, దుగ్గిదేవరవువెంకట్ లాల్, కమతం రామక్రిష్ణ, పారా ఉదయ్, ఇమ్మడిశెట్టి సంపత్, పగడాల కిషోర్, తీగల విజయ్, వెంకట్ నాయుడు, పాలడుగు నాగేశ్వరావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శంకరయ్య, ఏటుకూరి కోటేశ్వరరావు మరియు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొని అభినందలు తెలియచేశారు.

# ఎఫ్ఎంజీఈలో విజయఢంకా మోగించిన కలవల సుప్రజ

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జూలై 08: పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని బోనకల్ మండలానికి చెందిన కలవల సుప్రజ మరోసారి నిరూపించారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులు భారతదేశంలో వైద్య వృత్తిని చేపట్టేందుకు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన ఎఫ్ఎంజీఈ (ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామ్) పరీక్షలో విజయం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు.



దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ జాతీయ స్థాయి పరీక్ష అత్యంత పోటీతో కూడుకున్నదిగా భావిస్తారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన అభ్యర్థుల వైద్య పరిజ్ఞానం, క్లినికల్ నైపుణ్యం, వృత్తిపరమైన సామర్థ్యాన్ని అంచనా వేసే ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం అంత సులభం కాదు. అలాంటి పరీక్షలో కలవల సుప్రజ ప్రతిభ కనబరచడం ఆమె కృషి, అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది.

సుప్రజ సాధించిన విజయం వ్యక్తిగత విజయమే కాకుండా బోనకల్ మండలంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని ఆమె నిరూపించారని విద్యావేత్తలు పేర్కొన్నారు. లక్ష్యంపై స్పష్టత, సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర సాధన విజయానికి మూల సూత్రాలని వారు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా కలవల సుప్రజ మాట్లాడుతూ..... తన విజయానికి తల్లిదండ్రుల అపారమైన ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం ప్రధాన కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థి అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా వాటిని విజయానికి పునాదులుగా మార్చుకోవాలని సూచించారు. చదువుపై అంకితభావంతో ముందుకు సాగితే ప్రతి కల సాకారమవుతుందని అన్నారు.

భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని సుప్రజ పేర్కొన్నారు. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు కలవల లక్ష్మీనారాయణ, బోనకల్ సర్పంచ్, ఉపసర్పంచ్ బానోత్ జ్యోతి, బానోత్ కొండ దంపతులు మరియు బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కృత్యాధర బోధన తోనే గుణాత్మక విద్య కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జులై 08: కృత్యాధర బోధనతో విద్యార్థులను ఆకట్టుకుని తద్వారా గుణాత్మక విద్య అందించవచ్చునని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గాంధారి మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని ఆయన పరిశీలించారు. పాఠశాలలో అవలంబిస్తున్న కృత్యాధర బోధన, ఆట పాటల ద్వారా విద్యను నేర్పించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను అదనంగా డిప్యూటేషన్ పద్ధతిలో సర్దుబాటు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని ఆయన సూచించారు. కలక్టర్ గారి ఆదేశాల మేరకు ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ వో మల్లికార్జున్, ఏం ఈ వో శ్రీహరి, స్థానిక సర్పంచ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రిస్టియన్ మైనారిటీలకు కుట్టు మిషన్లు, చిన్న వ్యాపారాలు, ఈ-బైక్‌లకు దరఖాస్తుల ఆహ్వానం.

నిర్మల్,జిల్లా ప్రతినిధి, జూలై 08: (భారత శక్తి) తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ం+జవీఖీజ) ద్వారా 2026-27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీల ఆర్థిక సాధికారత కోసం కుట్టు మిషన్లు, చిన్న వ్యాపారాలు (పెట్టి బిజినెస్), ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు మరియు మోటార్ బైక్‌ల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి టి. దయానంద్ తెలిపారు.

అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను ఉుఉ.ంశీఎఎ.ఎర్ర్ప.ర్రశీజ.ఱఅ?? వెబ్‌సైట్ ద్వారా స్వీకరిస్తామని తెలిపారు.

కుట్టు మిషన్లు మరియు చిన్న వ్యాపారాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఈ-బైక్, ఈ-స్కూటీ మరియు మోటార్ బైక్‌ల కోసం 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల అభ్యర్థుల ఆదాయం రూ.2 లక్షలకు మించరాదని తెలిపారు.

పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం జిల్లా సమీకృత కార్యాలయం, నిర్మల్‌లోని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయాన్ని లేదా 040-23391067 ఫోన్ నంబర్‌ను కార్యాలయ పనిదినాల్లో సంప్రదించాలని టి. దయానంద్ కోరారు.

# యశోద వైద్యుల అద్భుతం : అరుదైన చికిత్సతో ప్రాణం పోసిన డాక్టర్లు -- న్యూరో ఫిజీషియన్ సాయి సతీష్

మంచిర్యాల ప్రతినిధి, జులై 8 (భారత శక్తి): మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గద్దరాగడి ప్రాంతానికి చెందిన కాసు వార మల్లేష్ వృత్తి రీత్యా డబ్ల్యూ సి ఎల్.మహారాష్ట్ర లోని చంద్రపూర్ జిల్లా గుగ్గుస లో సింగరేణి సంస్థలొ విధులు నిర్వహించి అనంతరం గద్దె రాగడిలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. 2025 నవంబర్ మాసంలో తలనొప్పితో తీవ్ర ఇబ్బందులకు గురి ఐ ఓకే సారీ కుప్పకూలిపోయి కోమా స్థితికి చేరుకున్నారు.కుటుంబ సభ్యుల సహాయంతో మంచిర్యాల పట్టణంలోని మెడి లైఫ్ ఆసుపత్రికి రాగా ఆసుపత్రి వైద్యులు గౌతం కుమారస్వామి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి తల లోపల భాగంలో రక్తస్రావం జరుగుతుందని వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ నగరంలోని యశోద ఆసుపత్రికి తరలించారని తెలపడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ ఇన్ పేషెంట్ గా అడ్మిట్ చేశారు.న్యూరో ఫిజీషియన్ వైద్యుడు సాయి సతీష్ కోమా స్థితి లొ ఉన్న మల్లేష్ హార్ట్ పేషంటు ఐ ఉండడంతో ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యాధునిక శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు తోటి వైద్యుల సహకారంతో తలకు నాలుగు రంధ్రాలం ద్వారా రక్త శ్రావం గుండ విజయవంతంగా శాస్త్ర చికిత్సలు నిర్వహించారు.అనంతరం 2026 జనవరి మాసంలో మరోసారి స్థితికి చేరినటువంటి కాసువార మల్లేష్ ను ఆసుపత్రికి తరలించడంతో 70 సంవత్సరాలు ఉన్న వ్యక్తికి మరోసారి తల భాగంలో శాస్త్ర చికిత్స చేయకుండానే అత్యాధునిక శాస్త్ర చికిత్స



తొడ భాగంలో ఉన్న నరం ద్వారా తల భాగంలో ఉన్నటువంటి నరాలకు ఏం బోలైజేషన్ మిడిల్ మెయిన్జియల్ (ఎమ్ ఎమ్ ఈ )వైద్య చికిత్సను అందజేశారు. గత ఆరు నెలలుగా ఎలాంటి ఇబ్బందులకు గురి గాక పోవడంతో కాసు వారం మల్లేష్ కుటుంబ సభ్యులతో వచ్చి బుధవారం పాత్రికేయుల సమావేశంలో వైద్య శాస్త్రంలో నూతన ఓరవడిని తెచ్చి న్యూరో ఫిజీషియన్ల ద్వారా మంచి ఆరోగ్యాన్ని అందజేసిన యశోద ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మెడిలైఫ్ ఆస్పత్రి వైద్యులు కౌటం కుమారస్వామి,యశోద ఆసుపత్రి మేనేజర్ మల్లేష్,కాసువార మల్లేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 08 (భారత శక్తి )భైంసా సబ్‌డివిజన్ ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.




ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ గారు, సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.

కుటుంబ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో కొన్ని కుటుంబాలు తిరిగి కలిసేలా చేయడంలో షీ టీం కీలక పాత్ర పోషించింది. నిర్మల్ వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భైంసాలోనే కౌన్సిలింగ్ నిర్వహించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం గత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సేవా కార్యక్రమాలతో ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 08: (భారత శక్తి )ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను బుధవారం భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.



ముందుగా భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 100 మంది రోగులకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద అనాథాశ్రమాన్ని సందర్శించి అక్కడి చిన్నారులకు బియ్యం, నూనె, పప్పులు, కూరగాయలు తదితర నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడమే కాకుండా, వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.

**పెండింగ్ లో ఉన్న 11వేల కోట్ల స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబుర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**కామారెడ్డిలో వామపక్ష విద్యార్థి సంఘాల ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ, ఎఐఎస్ఎఫ్, ఎఐపిఎస్యూ, ఎఐఎఫ్డీఎస్, బీవీఎమ్ ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**నిజాం సాగర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన**

**జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి**




కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జులై 08: వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు నిర్వహించిన విద్యార్థుల నిరసన ప్రదర్శన వేలాది మందితో విజయవంతంగా జరిగింది. విద్యార్థులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ ప్రసాద్ , బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి విటల్, ఏ ఐ పి ఎస్ యు గోపాల్ లు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి--2020) పేరుతో విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు తగ్గించడం, విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.

అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఖాళీ పోస్టుల భర్తీ లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలలో జాప్యం, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, మెస్ ఛార్జీల పెంపు చేయకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల కుదింపు, విలీన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాలి.

అవసరమైన చోట కొత్త పాఠశాలలు ప్రారంభించి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టు తదితర వస్తువులను పాఠశాలలే మార్కెట్లు అన్నట్లుగా విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను దోచుకుంటున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను నిలిపివేయాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అన్ని ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, అక్రమ ఫీజులు, బలవంతపు పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలనీ, హాస్టళ్లు, మెస్, తాగునీరు, పరిశుభ్రత తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీని వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణికంఠ,నితిన్, అనిల్, సాయినాథ్, శివ, సాయి ప్రకాష్, పిడిఎస్యు నాయకులు శ్రీకాంత్, కృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్, బివిఎం నాయకులు అర్బజ్, బుల్లెట్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు ఫయాజ్, వేలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జూలై 8(భారత శక్తి ): ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం విస్తృత చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

విజయవాడ నుండి ూ×= నిర్వహణ, పురోగతిపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధీమీనా, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.




ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 18,96,231 మంది ఓటర్లు, 2,251 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 99.68 శాతం గణన పత్రాల (ఎన్యుమరేషన్ ఫారాలు) పంపిణీ పూర్తయిందని, 18,90,106 ఫారాలను పంపిణీ చేసినట్లు వివరించారు. గణన పత్రాల డిజిటలీకరణలో 59.36 శాతం పురోగతి సాధించామని, మొత్తం 11,25,558 ఫారాలు డిజిటలీకరించామని పేర్కొన్నారు.

ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఓటర్లకు గణన పత్రాల నింపడంలో సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేసి గంట గంటకూ పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. పనితీరు తక్కువగా ఉన్న బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) ప్రత్యేక పర్యవేక్షకులను నియమించి డిజిటలీకరణ వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.

అదనంగా 54 మంది సహాయ ఎన్నికల నమోదు అధికారులను ప్రతిపాదించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆశా, అంగన్‌వాడీ, గ్రామీణాభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల సిబ్బందిని కూడా ఓటర్లకు సహాయంగా వినియోగిస్తున్నట్లు చెప్పారు. వలసలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఓటర్లు ఆన్‌లైన్‌లో కూడా గణన పత్రాలు సమర్పించేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. నిర్దేశిత గడువులోగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు.

# పీఏసీఎస్‌లలో హెచ్ఆర్ఎంఎస్ అమలును వేగవంతం చేయాలి..!

## ప్రత్యేక జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జూలై 8(భారత శక్తి ): జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఉద్యోగుల వివరాల నమోదు, జీతాల చెల్లింపులు, సాంకేతిక సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ప్రత్యేక జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో హెచ్ఆర్ఎంఎస్ అమలు, ఉద్యోగుల వివరాల నమోదు, జీతాల చెల్లింపులు, సాంకేతిక సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని 46 పీఏసీఎస్‌లలో 111 మంది ఉద్యోగుల హెచ్ఆర్ఎంఎస్ నమోదు పూర్తయిందని, మిగిలిన ఇద్దరి వివరాలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.అలాగే 42 పీఏసీఎస్‌లలో ఈఓడీ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన సంఘాల్లో ఉన్న సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించి హెచ్ఆర్ఎంఎస్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.పీఏసీఎస్‌లలో పెండింగ్‌లో ఉన్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ఉద్యోగుల జీతాల చెల్లింపులు సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, జిల్లా కో అపరేటీవ్ అధికారి వెంకట సుబ్బయ్య, డిసిసిబి సీఈవో రాజామణి, డిఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు, జేడీఏహెచ్ శ్రీనివాసులు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy